7



# అదుపు తప్పితే అంతే సంగతి


# ప్రభాత సమాచారం

https: epaper.prabhathasamacharam.com

ఆదిలాబాద్ Digital Edition

మంచిర్యాల - కొమురం భీం ఆసిఫాబాద్ - నిర్మల్

■ మంగళవారం | 4 నవంబర్ 2025 | ■ 14 పేజీలు


■ ప్రభాత సమాచారం, ప్రత్యేక ప్రతినిధి

జాగృతి జనం బాటలో భాగంగా తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు మాజీ పార్లమెంట్ సభ్యురాలు కల్వకుంట్ల కవిత సోమవారం ఆదిలాబాద్ జిల్లాలో విస్తృతంగా పర్యటించారు. జిల్లాకు వచ్చిన కవితకు ఆదివాసులు, మహిళలు అపూర్వ స్వాగతం పలికారు. ఆదిలాబాద్ పట్టణంలో అడుగు పెట్టగానే గోండు వీరుడు కుమ్రం భీం విగ్రహానికి పూల మాలలు వేసి నివాళ్లు అర్పించి తన పర్యటనకు శ్రీకారం చుట్టారు. ఆదిలాబాద్ మార్కెట్ యార్డును సందర్శించి పత్తి రైతుల గోసను విన్నారు. మంథా తుఫాన్ కారణంగా వర్షాల కారణంగా పత్తి తడిసి పోయి తేమ శాతం పెరుగడం తో అధికారులు కొనుగోలు చేయడంలేదని రైతులు తమ గోసను మోరపెట్టుకొన్నారు. వర్షాలతో పత్తి పంట తీవ్రంగా దెబ్బతిన్నదని ఇటు మద్దతు ధర కూడా లేక ఇబ్బందులు పడుతున్నామని రైతులు ఆమెకు చెప్పుకొన్నారు.రైతులతో మాట్లాడిన కవిత పత్తి రైతులు గోస పడుతుంటే ఇక్కడ బిజెపి ఎంపీ, ఎమ్మెల్యేలున్న కనీసం కేంద్ర మంత్రులతో మాట్లాడి రైతులకు మద్దతు ధర కల్పించేలా కృషి చేయడంలో విఫలమయ్యారని విమర్శించారు. పత్తిలో తేమశాతం పేరుతో కొనుగోలు చేయకుండా రైతులను ఇబ్బందులు పెట్టడం సరికాదన్నారు. 20 శాతం తేమ మించి ఉన్న కొనుగోలు చేసేందుకు సీసీఐ ముందుకు రావాలన్నారు. సీఎం రేవంత్ రెడ్డి జూబ్లీహిల్స్ ఎన్నికలు పక్కనపెట్టి రైతు సమస్యలపై దృష్టి సారించాలన్నారు. అనంతరం జిల్లా కలెక్టర్ రాజర్షి షా తో ఫోన్ లో మాట్లాడి పత్తిలో తేమ శాతం 20కి మించి ఉన్నా కూడా కొనుగోలు చేసేలా చర్యలు తీసుకోవాలని కోరారు. ఇప్పటికే తుఫాన్ ప్రభావంతో రైతులు తీవ్ర నష్టాల్లో ఉన్నారన్నారు. అక్కడి నుంచి బయలు దేరిన ఆమె చనాక-కోరట బ్యారేజిని సందర్శించారు.



# జనం గోస విన్న కవిత

- ■ ఆదిలాబాద్ జిల్లాలో తొలి రోజు జాగృతి జనం బాట
- ■ ఆదిలాబాద్ మార్కెట్ యార్డులో పత్తి రైతులతో కవిత మాటా ముచ్చట
- ■ పత్తి రైతుల బాధలు విని చలించిన కవిత
- ■ తేమ శాతం పెరిగిన పత్తిని కొనుగోలు చేయాలని ఆదిలాబాద్ జిల్లా కలెక్టర్ రాజర్షి షాను కోరిన కవిత
- ■ చనక-కోరట బ్యారేజి సందర్శన
- ■ బ్యారేజి సమీపంలో పత్తి చేనులో పత్తి ఏరిన కవిత
- ■ తర్నం బ్రిడ్జి పరిశీలన.. వెంటనే పూర్తి చేయాలని డిమాండ్
- ■ జైనథ్ ఆలయంలో ప్రత్యేక పూజలు ■ కుమ్రం భీంకు నివాళులు
- ■ సంప్రదాయ వాయిధ్యాలు, గుస్సాడి నృత్యాలతో కవితకు స్వాగతం పలికిన ఆదివాసులు

12



## ప్రేమికుల బలవన్మరణం




10

- పురుగుల మందు తాగి యువతి ఆత్మహత్య
- ప్రియురాలి మృతిని తట్టుకోలేక గోదావరి నదిలో దూకి యువకుడి బలవన్మరణం..
- నిర్మల్ జిల్లా లోకేశ్వరం మండలంలో విషాదం

## ఐటీడీఏ ఇంచార్జీ పీవోగా యువరాజ్ మర్మట్



ఐటీడీఏ ఇంచార్జీ పీవోగా ఉట్నూర్ సబ్ కలెక్టర్ యువరాజ్ మర్మట్‌ను నియమిస్తూ ఆదిలాబాద్ జిల్లా కలెక్టర్ రాజర్షి షా సోమవారం ఉత్తర్వులుత జారీ చేశారు. ఐటీడీఏ పీవో ఖుష్బూ గుప్తా నేటి నుంచి ఆరు నెలల పాటు మెటర్నిటీ సెలవులో వెళ్లనున్నారు.

## ఎయిర్ పోర్ట్ ఆశలకు రెక్కలు

ప్రభాత సమాచారం, ప్రత్యేక ప్రతినిధి

ఎప్పుడెప్పుడా అని ఎదురుచూస్తున్న ఆదిలాబాద్ విమానాశ్రయ నిర్మాణానికి అడుగులు పడుతున్నాయి. జిల్లా కేంద్రంలో ఇప్పటికే వాయుసేనకు చెందిన విస్తారమైన స్థలం ఉండటం, దానిని ఎయిర్‌పోర్ట్ నిర్మాణానికి అనుకూలంగా గుర్తించడం స్థానికుల్లో ఆనందం కలిగిస్తోంది. ఎయిర్‌పోర్ట్ అథారిటీ ఆఫ్ ఇండియా (ఏఏఐ) అధికారులు ఇటీవల ఆదిలాబాద్‌లోని వాయుసేన భూమిని పరిశీలించా రు. దానిని ఎయిర్‌పోర్ట్ నిర్మాణానికి అనుకూలంగా ఉన్నదిగా నివేదిక సమర్పించారు. ఇదే సమయంలో రాష్ట్ర ప్రభుత్వం కూడా రాష్ట్రవ్యాప్తంగా పలు విమానాశ్రయాల నిర్మాణాన్ని ప్రోత్సహించాలని నిర్ణయించగా, కేంద్ర ప్రభుత్వం సైతం ఆ దిశగా సానుకూలంగా వ్యవహరిస్తోంది.

- ■ ఆదిలాబాద్ ఎయిర్ పోర్ట్‌కు మరో ముందడుగు
- ■ 700 ఎకరాల భూమి సేకరణకు అనుమతి..
- ■ జిల్లా కలెక్టర్‌కు ప్రభుత్వం ఆదేశాలు జారీ
- ■ ఎట్టకేలకు సాకారం కానున్న జిల్లా వాసుల కల
- ■ 2027 జూన్ నాటికి అందుబాటులోకి..
- ■ ఎయిర్ పోర్ట్ అభివృద్ధికి సిద్ధమవుతున్న ఏఏఐ



11

## మద్దతు ధర కోసం నాణ్యమైన పత్తి తీసుకురావాలి

14

- తేమ విషయంలో రైతులు ఆందోళన చెందవద్దు..
- జిల్లా వ్యాప్తంగా సజావుగా సోయా కొనుగోళ్లు..
- సరిహద్దు చెక్‌పోస్ట్ వద్ద పటిష్ట గస్తీ నిర్వహించాలి
- నిర్మల్ జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్..



రైతులు నాణ్యమైన పత్తిని మార్కెట్ యార్డులకు తీసుకువచ్చి ప్రభుత్వ మద్దతు ధరను పొందాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ సూచించారు. సోమవారం బైంసా వ్యవసాయ మార్కెట్ యార్డులో పత్తి కొనుగోలు కార్యక్రమాన్ని కలెక్టర్, ముధోల్ ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్, రైతులు, అధికారులు కలిసి ప్రారంభించారు.



## గూడెం దేవస్థానం పరిశీలన

**దండేపల్లి, నవంబర్ 3 (ప్రభాత సమాచారం)**
ఈ నెల 5వ తేదీ బుధవారం. కార్తీక్ మాస పౌర్ణమిని దండేపల్లి మండలంలోని గూడెం శ్రీ సత్య నారాయణ స్వామి ని దర్శించుకొనుటకు భక్తులు అధిక సంఖ్యలో రానున్ననందున. సోమవారం డిసిపి భాస్కర్ ఏసిపి ప్రకాశ్ దేవస్థాన ఆలయాన్ని. పరిస రాలను. పరిశీలించారు. భక్తులకు ఎలాంటి అసౌక ర్యాలు కలుగకుండా తగు చర్యలు జాగ్రత్తలు తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో సిఐ రమణమూర్తి. ఎస్ఐ తహసినొద్దీన్ పాల్గొన్నారు.

## నేడు ఉచిత చేప పిల్లల పంపిణీ

**మంచిర్యాల, నవంబర్ 3 (ప్రభాత సమాచారం)**



జిల్లాలోని లక్షెట్టిపేట మండలం గుల్లకోటలోని శ్రీపాద ఎల్లంపల్లి ప్రాజెక్టులో ఈ నెల 4వ తేదీన జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో ఉచిత చేప పిల్లల పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించడం జరుగుతుందని జిల్లా మత్స్యశాఖ అధికారి అవినాష్ తెలిపారు. 2025 - 26 సంవత్సరానికి గాను జిల్లాలో 223.93 లక్షల చేప పిల్లలు పెంచేందుకు ప్రతిపాదన సిద్ధం చేయడం జరిగిందని తెలిపారు. జిల్లాలోని 380 చెరువులు/ రిజర్వాయర్లు ఉన్నాయని, వీటిలో 369 సీజనల్ చెరువులలో 115.65 లక్షల 35- 40 మిల్లీమీటర్ల చేప పిల్లలు, 5 పేరినియల్, 6 రిజర్వాయర్లలో 108.28 లక్షల 80- 100 మిల్లీమీటర్ల చేప పిల్లల ను వదలడం కొరకు నిర్ణయించడం జరిగిందని తెలి పారు. మంచిర్యాల నియోజకవర్గంలో 51.58 లక్షల ఉచిత చేప పిల్లలు పంపిణీ చేయడం జరుగుతుందని, స్థానిక ప్రజా ప్రతినిధులు కార్యక్రమానికి హాజరై విజయవంతం చేయాలని కోరారు.

## ప్రజావాణి అర్జీలను త్వరితగతిన పరిష్కరించాలి



**నిర్మల్, నవంబర్ 3 (ప్రభాత సమాచారం)**
ప్రజావాణి దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలని జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్ అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో అదనపు కలెక్టర్ పాల్గొని ప్రజల నుంచి వచ్చిన ఫిర్యాదులను స్వయంగా స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రతి దరఖాస్తును పరిశీలించి, తక్షణమే స్పందించాలని అధికారులకు సూచించారు. ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా ప్రజలు విద్య, వైద్యం, ఇందిరమ్మ ఇండ్లు, పింఛన్లు, భూ సమస్యలకు సంబంధించి దరఖాస్తులను అదనపు కలెక్టర్ కు సమర్పించారు. ఈ ప్రజావాణి కార్యక్రమంలో అదనపు కలెక్టర్ కిషోర్ కుమార్, ఆర్డీవో రత్నకళ్యాణి, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



# లక్కీ డ్రా ద్వారా మద్యం దుకాణాల కేటాయింపు





### ఆదిలాబాద్ జిల్లా కలెక్టర్ రాజర్షి షా

**ఆదిలాబాద్, నవంబర్ 3 (ప్రభాత సమాచారం)**
జిల్లాలో మిగిలిన మద్యం దుకాణాల కేటాయింపునకు లక్కీ డ్రా సోమవారం జడ్పీ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ రాజార్షి షా ఆధ్వర్యంలో జరిగింది. మొత్తం ఆరు దుకాణాల కేటాయింపులు ఈ కార్యక్రమంలో పూర్తయ్యాయి. ఎక్సైజ్ పాలసీ-2025-27 ప్రకారం మిగిలిన 6 షాపులకు టోకెన్ నంబర్లు కేటాయించి, దరఖాస్తుదారుల సమక్షంలో కలెక్టర్ స్వయంగా లక్కీ డ్రా నిర్వహించారు. ప్రక్రియను ఫోటో, వీడియో రికార్డింగ్‌తో పూర్తి పారదర్శకంగా సాగిందని కలెక్టర్ తెలిపారు. కార్యక్రమం ప్రశాంత వాతావరణంలో ఎటువంటి అవాంతరాలు లేకుండా కొనసాగిందన్నారు. డ్రాలో ఎంపికైన వారికి లైసెన్స్ ఫీజు చెల్లింపు సదుపాయాల ను వేదికపైనే కల్పించినట్లు చెప్పారు. కార్యక్రమం సజావుగా సాగేందుకు అధికారులు పకడ్బందీ ఏర్పాట్లు చేయగా, తగిన పోలీసు బందోబస్తు కల్పించారు. కార్యక్రమంలో ఎక్సైజ్ డిప్యూటీ కమిషనర్ రఘురామ్, ఎక్సైజ్ సూపరింటెండెంట్ హిమశ్రీ, అధికారులు, దరఖాస్తుదారులు పాల్గొన్నారు.

# దేశ ఐక్యతకు సర్దార్ పటేల్ చేసిన కృషి అపారమైనది




### ఆదిలాబాద్ పార్లమెంట్ సభ్యులు నగేష్

**ఆదిలాబాద్, నవంబర్ 3 (ప్రభాత సమాచారం)**
దేశ ఐక్యత కోసం మాజీ హోంమంత్రి సర్దార్ వల్లభభాయ్ పటేల్ చేసిన సేవలు చిరస్మరణీయమని ఎంపీ నగేశ్ తెలిపారు. సోమవారం స్థానిక ఎంపీ క్యాంపు కార్యాలయంలో విలేకరుల సమావేశాన్ని ఆయన నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ, దేశ ఐక్యతకు సర్దార్ పటేల్ చేసిన కృషి అపారమైనదని, ఆయన దూరదృష్టి, ధైర్యసాహసాల వల్లే భారత దేశం ఏకతా బంధంతో కట్టుబడి నిలిచిందని పేర్కొన్నారు. వల్లభభాయ్ పటేల్ జయంతి సందర్భంగా ఈ నెల 12న జిల్లా కేంద్రంలో 'రన్ ఫర్ యూనిటీ' కార్యక్రమం, ఐక్యత ర్యాలీ నిర్వహించనున్నట్లు ఎంపీ తెలిపారు. స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలు, స్ఫూర్తి యువతలో అవగాహన కలిగించడానికి ఇలాంటి కార్యక్రమాలు ఎంతో ఉపయోగకరంగా ఉంటాయని అన్నారు. యువత పెద్ద సంఖ్యలో పాల్గొని ర్యాలీని విజయవంతం చేయాలని ఎంపీ పిలుపునిచ్చారు. సర్దార్ వల్లభభాయ్ పటేల్ జీవితం, సేవలను తెలుసుకోవడం నేటి తరం బాధ్యతగా భావించాలని ఆయన పేర్కొన్నారు.
ఈ మీడియా సమావేశంలో ఎన్‌వైకే యూత్ అధికారి శైలి బెలాల్, ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లాల్లో చేప విత్తనాల పంపిణీకి అవసరమైన అన్ని ఏర్పాట్లు చేయాలి







### రాష్ట్ర మత్స్య, క్రీడలు, యువజన సేవల శాఖ మంత్రి వాకిటి శ్రీహరి

**ఆదిలాబాద్, నవంబర్ 3 (ప్రభాత సమాచారం)**
జిల్లాల్లో చేప విత్తనాల పంపిణీకి అవసరమైన అన్ని ఏర్పాట్లు చేయాలని రాష్ట్ర పశుసంవర్ధక, పాడి పరిశ్రమ అభివృద్ధి, మత్స్య, క్రీడలు, యువజన సేవల శాఖ మంత్రి వాకిటి శ్రీహరి సూచించారు. సోమవారం సాయంత్రం రాష్ట్ర సచివాలయం నుండి జిల్లా కలెక్టర్లు, మత్స్యశాఖ అధికారులతో మంత్రి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ రాజార్షి షా కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, జిల్లాలో చేప విత్తనాల పంపిణీని నవంబర్ నెలాఖరుకల్లా పూర్తి చేసేందుకు అవసరమైన ఏర్పాట్లు చేపట్టినట్లు తెలిపారు. జిల్లా మత్స్యశాఖ అధికారులతో సమన్వయం చేసుకొని, స్థానిక ప్రజాప్రతినిధులు, సీడ్ స్టాకింగ్ కమిటీతో కలిసి విత్తనాల పరిమాణం, నాణ్యతను పరిశీలించి పంపిణీ చేయాలని సూచించారు. జిల్లాలో చేప మార్కెట్లు, స్టాళ్ల ఏర్పాటుకు భూమి గుర్తింపు పనులు వేగవంతం చేయాలని, చేపల ఉత్పత్తి పెంపు కోసం ఉత్పత్తి కేంద్రాల పునరుద్ధరణకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ పేర్కొన్నారు. చేపల పోషక విలువలపై ప్రజల్లో అవగాహన కల్పించేందుకు కూడా అధికారులు ప్రణాళికలు తయారు చేస్తున్నట్లు తెలిపారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో అదనపు కలెక్టర్ శ్యామలాదేవి, జిల్లా మత్స్యశాఖ అధికారి భాస్కర్, అధికారులు పాల్గొన్నారు.



## ప్రజావాణి అర్జీలను త్వరితగతిన పరిష్కరించాలి

**ఆదిలాబాద్, నవంబర్ 3 (ప్రభాత సమాచారం)**
ప్రజావాణిలో వచ్చిన అర్జీలను త్వరితగతిన పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ రాజార్షి షా అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్‌లో జరిగిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లాలోని వివిధ ప్రాంతాల ప్రజల నుండి ఇందిరమ్మ ఇళ్లు, పెన్షన్లు, ఉపాధి, భూ భారతి వంటి విభాగాలకు చెందిన దరఖాస్తులను కలెక్టర్ స్వయంగా స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, క్షేత్రస్థాయిలో దరఖాస్తులను సమీక్షించి సకాలంలో పరిష్కరించాలని సూచించారు. మండల ప్రత్యేక అధికారులు ప్రభుత్వ పాఠశాలలను పర్యవేక్షించి, విద్యార్థులకు కలిపిస్తున్న వసతులను పరిశీలించాలని, ఉత్తీర్ణత శాతం పెంచేందుకు నిర్వహిస్తున్న ప్రత్యేక తరగతులు నిరంతరం పర్యవేక్షించాలని ఆదేశించారు. అలాగే ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పురోగతిని పరిశీలిస్తూ, లబ్ధిదారులకు యాప్ ద్వారా మార్కౌట్, ఫోటో అప్‌లోడ్, చెల్లింపుల వివరాలపై అవగాహన కల్పించాలని సూచించారు. ఈ ప్రజావాణి కార్యక్రమంలో అదనపు కలెక్టర్ శ్యామలాదేవి, ఆర్డీఓ స్రవంతి, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## పేకాట స్థావరాలపై పోలీసుల దాడి..

**ఆసిఫాబాద్, నవంబర్ 3 (ప్రభాత సమాచారం)**
పేకాట స్థావరాల పై దాడి చేసి 5 గురు పేకాట రాయుళ్లను పట్టుకుని కేసు నమోదు చేసినట్లు టాస్క్ ఫోర్స్ సీఐ రాణా ప్రతాప్ తెలిపారు. దహేగాం మండలంలోని బీబ్రా గ్రామ శివారులో పేకాట ఆడుతున్న వచ్చిన సమాచారం మేరకు ఆదివారం రాత్రి దాడిచేసి పేకాట ఆడుతున్న 5 గురిని పట్టుకున్నారు. వారి వద్ద నుంచి 5 వేల 960 రూపాయలు స్వాధీనం చేసుకుని వారి పై కేసు నమోదు చేసినట్లు పేర్కొన్నారు.





## కాపాస్ కిసాన్ యాప్‌పై రైతులకు అవగాహన

**కుభీర్, నవంబర్ 3 (ప్రభాత సమాచారం)**
పత్తి పంటకు మద్దతు ధర రావాలంటే 'కపాస్ కిసాన్ మొబైల్ యాప్'ను స్మార్ట్ ఫోన్లలో డౌన్‌లోడ్‌లో చేసుకోవాలని మండల వ్యవసాయ శాఖ అధికారిని సారిక రావు సూచించారు. నిర్మల్ జిల్లా కుభీర్ మండల కేంద్రంలోని పత్తి మిల్లులో పత్తి తీసుకొచ్చిన రైతులకు సోమవారం అవగాహన కల్పించారు. తేమ 12 శాతం ఉండేలా రైతులు ఆరబెట్టుకుని విక్రయానికి తీసుకురావాలన్నారు. ప్రస్తుతం ఎకరాకు 7 క్వింటాళ్ల తూకం వేస్తారని వివరించారు. స్మార్ట్ ఫోన్ లేని రైతులు ఏఈఓ లను సంప్రదించాలని కోరారు. స్లాట్ బుక్ అయిన తేదీనాడు మిల్లుకు పత్తిని తీసుకొని రావాలన్నారు. పత్తి సాగు చేసిన రైతులు తమ ఫోన్ నెంబర్లు యాక్టివేషన్‌లో లేకపోతే ఏఈఓ లను సంప్రదించాలని కోరారు. యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకోలేని వారికి ఏఈవోలు రైతుల ఫోన్‌లో యాప్ ను డౌన్‌లోడ్ చేస్తారని అన్నారు. ఏఈవోలు పత్తి రైతులకు అందుబాటులో ఉండి రైతులు నష్టపోకుండా చూసే విధంగా జాగ్రత్తలు తీసుకున్నా మన్నారు. ఈ కార్యక్రమంలో ఏడీఏ వీణ, సీసీఐ సీపీవో వెంకటేశ్వర్లు, ఆయా శాఖల అధికారులు పాల్గొన్నారు.

## సీఎం సహాయనిధి చెక్కుల పంపిణీ



**బెజ్జూర్, నవంబర్ 3 (ప్రభాత సమాచారం)**
బెజ్జూర్ మండల కేంద్రంలోని ఆలయ ప్రాంగణంలో సీఎం సహాయనిధి చెక్కులను బిజెపి నాయకులు పంపిణీ చేశారు సిర్పూర్ ఎమ్మెల్యే డాక్టర్ పాల్వాయి హరీష్ బాబు ఆదేశాల మేరకు సీఎం సహాయనిధి చెక్కులను 8 మంది లబ్ధిదారులకు పంపిణీ చేయడం జరిగిందని తెలిపారు. కార్యక్రమంలో బిజెపి నాయకులు జాడి దిగంబర్, మేస్త్రం రాజారాం, మోహన్, సంజీవ్, పొన్న ప్రవీణ్, బెనికి శ్యాంసుందర్, సామల తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

## పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలి

**ఆసిఫాబాద్, నవంబర్ 3 (ప్రభాత సమాచారం)**
పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని మున్సిపల్ కమిషనర్ గజానంద్ అన్నారు. సోమవారం పట్టణంలో జరుగుతున్న పారిశుధ్య పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... పారిశుధ్యానికి సంబంధించిన సమస్యలు ఉంటే ఇంచార్జ్ సానిటరీ ఇన్స్పెక్టర్ రామయ్య 917745 7040ను సంప్రదించాలని తెలిపారు. ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడంలో ప్రజలు స్వచ్ఛందంగా భాగస్వామ్యం కావాలని కోరారు. ఆయన వెంట సానిటరీ ఇన్స్పెక్టర్, సిబ్బంది పాల్గొన్నారు.



# కుభీర్‌లో పత్తి కొనుగోళ్లు ప్రారంభం

**కుభీర్, నవంబర్ 3 (ప్రభాత సమాచారం)**
మండల కేంద్రమైన కుభీర్ లోని నగేష్ జిన్నింగ్ మిల్లులో సోమవారం సీసీఐ ఆధ్వర్యంలో ప్రభుత్వం పత్తి కొనుగోళ్లను జిల్లా అధికారి గజానాన్ సీపీఓ వెంకటేశ్వర్లు కొనుగోళ్ల కేంద్రాన్ని ప్రారంభించారు. ముందుగా జిన్నింగ్ మిల్లులోని తూకలా యంత్రాలకు, తీసుకువచ్చిన ఎడ్ల బండి కి ప్రత్యేక పూజలు చేసి తూకం చేశారు. మండలంలోని ఫార్డి కే గ్రామానికి చెందిన సురేష్ అనే రైతుకు శాలవతో సన్మాంచారు. ఈ సందర్భంగా అక్కడ ఏర్పాటు చేసిన సమావేశంలో జిల్లా మార్కెట్ అధికారి గజానాన్ మాట్లాడుతూ.. రైతులు మార్కెట్ కు తీసుకువచ్చేటప్పుడు



తప్పపని సరిగా తేమ శాతం 8నుంచి 12వరకు ఉండేలా చూసుకోవాలని సూచించారు. అదేవిదంగా కిసాన్ కాపాస్ యాప్ ద్వారా నమోదు చేసుకున్న తరవాతే మార్కెట్ కు తీసుకురావాలని అన్నారు. దీంతో రైతులు ఒక్కసారిగా తేమ శాతంలో మినహాయింపు ఇవ్వాలని అధికారులతో వాదనకు దిగారు. నెల రోజుల నుంచి ఏకాదటిగా ప్రతి రోజు వర్షాలు కురావడం జరుగుతుంది. ఎలా అరబెట్టి ధాన్యాన్ని తీసుకురావాలని అధికారులను నిలదీశారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారమే కొనుగోళ్లు చేస్తామని అధికారులు రైతులకు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ శివరాజ్, ఎడిఏ వీణ, మండల వ్యవసాయ అధికారి సారిక, మార్కెట్ కమిటీ చేర్మెన్ కళ్యాణ్, ఆత్మ కమిటీ చేర్మెన్ సిద్ధం వివేకానంద, వ్యాపార వేత్తలు సంతోష్ , ఆనంద్, మండల నాయకులు పత్తి రైతులు తదితరులున్నారు.

## కుమారుడి వైద్యానికి డబ్బులు లేక మనస్తాపంతో మహిళ బలవన్మరణం



**కుభీర్, నవంబర్ 3 (ప్రభాత సమాచారం)**
నిర్మల్ జిల్లా కుభీర్ మండలంలోని ఫార్డి (బి) గ్రామానికి చెందిన ర్యాపన్వార్ రుక్మ బాయి (47) అనే మహిళ సోమవారం పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకుందని పోలీసులు, కుటుంబ సభ్యులు తెలిపారు. ఆదివారం అర్ధ రాత్రి రుక్మ బాయి అనే మహిళ ఇంట్లో ఉన్న గుర్తు తెలియని పురుగుల మందు తాగి ఆపస్మరక స్థితిలో పడి ఉందని వివరించారు. గమనించిన కుటుంబ సభ్యులు ఆమెను వెంటనే భైంసా ఆస్పత్రికి తరలిస్తుండగామార్గ మధ్యలో మృతి చెందిందన్నారు. మృతురాలికి ముగ్గురు కూతుళ్లు, కుమారుడు ఉన్నాడని వివరించారు. కుమారుడు తరచూ అనారోగ్యంతో బాధపడుతుండడంతో ఆర్థిక ఇబ్బందుల వల్ల ఆస్పత్రులకు తీసుకెళ్ల లేక మనస్తాపానికి గురై జీవితంపై విరక్తి చెంది ఆత్మహత్య చేసుకున్నట్లు మృతురాలి తమ్ముడు ప్రకాష్ పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొన్నారు. ఆయన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఏఎస్సై లక్ష్మణ్ వివరించారు.

## బాధితులకు సత్వర న్యాయం జరిగేలా చర్యలు చేపట్టాలి



**ఆదిలాబాద్ జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్**
**ప్రజా ఫిర్యాదులపై సత్వరమే స్పందించి విచారణ చేపట్టాలని అధికారులకు ఆదేశం.**
**పోలీసు కార్యాలయంలో గ్రీవెన్స్ డే కార్యక్రమం**

**ఆదిలాబాద్, నవంబర్ 3 (ప్రభాత సమాచారం)**
ప్రజా ఫిర్యాదుల కార్యక్రమం సోమవారం జిల్లా పోలీసు ముఖ్య కార్యాలయంలో నిర్వహించిన జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపీఎస్ పాల్గొని, జిల్లా నలుమూలల నుండి వచ్చిన ఫిర్యాదుదారుల సమస్యలను ఓర్పుతో విని సంబంధిత అధికారులకు ఫోన్ ద్వారా ఆదేశాలను ఇవ్వడం జరిగింది. ఫిర్యాదు దారుల సమస్యల పట్ల బాధ్యతాయుతంగా వ్యవహరించాలని, ప్రతి ఫిర్యాదుకు జవాబు దారి కలిగి ఉండాలని తెలిపారు. ప్రజల సమస్యల పట్ల ప్రత్యేకంగా సిబ్బందిని కేటాయించి దర్యాప్తును జరిపి, బాధితులకు న్యాయం జరిగే విధంగా విచారణ చేపట్టాలని అధికారులకు ఆదేశించారు. సోమవారం ప్రజా ఫిర్యాదుల కార్యక్రమంలో జిల్లా నలుమూలల నుండి 38 మంది ఫిర్యాదుదారులు వచ్చి నేరుగా జిల్లా ఎస్పీకి తమ సమస్యలను విన్నవించుకున్నారు. జిల్లా ఎస్పీ నేరుగా సమాచారం అందించాలన్న, సమస్యలను తెలియజేయాలన్న వాట్సాప్ ద్వారా 8712659973 నెంబర్ కు సంప్రదించవచ్చని, జిల్లా ఎస్పీ గారికి నేరుగా సమాచారం తెలియజేయవచ్చును. సమాచారం అందించిన వారి వివరాలు గోప్యంగా ఉంచబడతాయి. జిల్లా వ్యాప్తంగా ఎలాంటి ఆసాంఘిక కార్యకలాపాలైన, చట్ట వ్యతిరేక కార్యకలాపాలైన, గంజాయి, గుడుంబా లాంటి సమాచారం ఏదైనా తెలియజేయవచ్చును అని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిసి కొండరాజు, ప్రజా ఫిర్యాదుల విభాగం అధికారిని జైస్వాల్ కవిత సిబ్బంది వామన్ తదితరులు పాల్గొన్నారు.

## టీమిండియా గెలుపుపై మహిళల సంబరాలు




**ఆదిలాబాద్, నవంబర్ 3 (ప్రభాత సమాచారం)**
మహిళా టీమిండియా జట్టు మొట్టమొదటిసారి వరల్డ్ కప్ విజేతగా నిలవడంపై బీఆర్ఎస్ పార్టీ మహిళా విభాగం నాయకురాళ్లు సంబరాలు జరుపుకున్నారు. సోమవారం జిల్లా పార్టీ కార్యాలయంలో కేక్ కట్ చేసి, మహిళ టీమ్ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు. మహిళా క్రికెట్ జట్టు విజేతగా రాణించడంపై సంతోషం వ్యక్తంగా ఉందని బీఆర్ఎస్ మహిళ పట్టణ అధ్యక్షురాలు స్వరూప రాణి అన్నారు. నేడు మహిళా క్రికెట్ జట్టు ఎంతో స్ఫూర్తివంతమైన క్రీడాను ప్రదర్శించి మహిళా విశ్వవిజేత నిలిచి నేటి మహిళా సమాజానికి ఎంతో స్ఫూర్తివంతంగా నిలిచారన్నారు. ఇలాగే ప్రతి మహిళలు ఎన్ని రంగాలలో ముందుకు వస్తూ ప్రతిభను చాటాల్సిన అవసరం ఉందన్నారు. తల్లిదండ్రులు సైతం అమ్మాయిలను అన్ని రంగాలలో ప్రోత్సహిస్తూ భారత దేశం గర్వపడే స్థాయిలో అండగా నిలవడం సంతోషకరమన్నారు. ఆదిలాబాద్ జిల్లా మహిళలు క్రికెట్ ని ఆస్వాదిస్తూ పలు క్రికెట్ క్లబ్బులలో శిక్షణ పొందుతున్న ప్రతి ఒక్కరికి పూర్తి సహకారం ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో బొడగం మమత, పర్వీన్, కరుణ, తులసి, తదితరులు పాల్గొన్నారు.



## అడెల్లి పోచమ్మ విగ్రహా ప్రతిష్టాపన వేడుకలు

**సారంగాపూర్, నవంబర్ 3 (ప్రభాత సమాచారం)**
మండలంలోని ప్రసిద్ధి చెందిన అడెల్లి శ్రీ మహా పోచమ్మ అమ్మవారి పునః ప్రతిష్టాపన వేడుకలు సోమవారం నుండి శుక్రవారం వరకు కొనసాగుతాయి సోమవారం ఉదయం అంగరంగ వైభవంగా ప్రారంభమయ్యాయి. ఈ కార్యక్రమానికి మాజీ మంత్రి అల్లోల ఇంద్రకరణ్ రెడ్డి హాజరయ్యారు. అమ్మవారిని దర్శించుకొని కార్యక్రమాలను పరిశీలించారు. ఉదయాన్నే భజన బృందాలు, మంగళ వాయిద్యాల నాదం మధ్య అమ్మవారి విగ్రహాన్ని అడెల్లి గ్రామం నుండి ఆలయనికి చెచ్చి ప్రత్యేక ఏర్పాటు చేసిన నీటిలో విగ్రహాలను జలనివాసం చేసారు. అనంతరం వేదపండితుల ఆధ్వర్యంలో మహాగణపతి పూజ, పుణ్యాహవచనం, యాగశాల ప్రవేశం, స్థాపిత దేవతల పూజలు, మహాగణపతి హెూమం, జలాధివాసం వంటి పవిత్ర కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. ఆలయానికి వచ్చినభక్తులకు కోట్ల గ్రామానికి చెందిన పుంద్రు నారాయణ రెడ్డి అన్నదానం చేసారు. ఈ కార్యక్రంలో ఆలయ చైర్మన్ సింగం భోజగౌడ్,ఈఓ భూమయ్య, ఆలయ కమిటీ సభ్యులు,పారిశ్రామిక వేత్త అల్లోల మురళీధర్ రెడ్డి,సొసైటీ చైర్మన్‌లు నారాయణ రెడ్డి,మాణిక్ రెడ్డి,నాయకులు వెంకట్ రామ్ రెడ్డి,మహిపాల్ రెడ్డి,రాజేశ్వర్ రెడ్డి పాల్గొన్నారు.

## పోచమ్మ ఆలయ నూతన కమిటీ సభ్యుల ప్రమాణ స్వీకారం

**సారంగాపూర్, నవంబర్ 3 (ప్రభాత సమాచారం)**
అడెల్లి శ్రీ మహా పోచమ్మ ఆలయ కమిటీ నూతన సభ్యులు 1. కొత్తపల్లి అనసూయ రాజేశ్వర్ రావు,2.మామిడి నారాయణ రెడ్డిలను దేవాదాయ ధర్మశయ శాఖ నిర్మల్ డివిజన్ ఇన్స్పెక్టర్ రంగు రవి కిషన్ గౌడ్ అడెల్లి పోచమ్మ ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ కార్యక్రమానికి ఆలయ కమిటీ సభ్యులు నిర్మల్, సారంగాపూర్ మార్కెట్ చైర్మన్‌లు అబ్దుల్ హాది,సోమా బీమారెడ్డి, సొసైటీ చైర్మన్ నారాయణ రెడ్డి,మాజీ జడ్పీటీసీ రాజేశ్వర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు నర్సయ్య, విలాస్ రావు, మారుతి, నవీన్ రెడ్డి, పలువురు పాల్గొన్నారు.



# ప్రజావాణి దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పరిశీలించాలి

**ఆసిఫాబాద్, నవంబర్ 3 (ప్రభాత సమాచారం)**
ప్రజావాణి కార్యక్రమంలో అందిన దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలని జిల్లా అదనపు కలెక్టర్(రెవెన్యూ) ఎం. డేవిడ్ అన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కలెక్టరేట్ భవన సమావేశ మందిరంలో ఆసిఫాబాద్ రాజస్వ మండల అధికారి లోకేశ్వర్ రావుతో కలిసి అర్జిదారుల నుండి దరఖాస్తులు స్వీకరించారు. సిర్పూర్ టి మండల కేంద్రంలోని అహ్మద్ నగర్ వాసులు తమ కాలనీకి 3 నెలలుగా త్రాగునీరు రావడం లేదని, నీటి సరఫరాను పునరుద్ధరించాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. కెరమెరి మండలం తుమ్మగూడ గ్రామానికి చెందిన చౌహాన్ అశ్విని తన భర్త మరణించినందున తనకు ఉపాధి కల్పించాలని కోరుతూ అర్జీ సమర్పించారు. తిర్యాణి మండలం సుంగాపూర్ గ్రామానికి చెందిన దుర్గం శంకర్ తాను సాగు చేస్తున్న భూమికి పట్టా ఇప్పించాలని కోరుతూ



అర్జీ సమర్పించారు. వాంకిడి మండల కేంద్రానికి చెందిన దుర్గం శ్యామ్ రావు మండలంలోని సమస్యలు పరిష్కరించాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. రెబ్బెన మండలం గోలేటికి చెందిన అజ్మీరా రేణుక తనకు ఇందిరమ్మ ఇల్లు ఇప్పించాలని కోరుతూ అర్జీ సమర్పించారు. రెబ్బెన మండలం రాళ్లపేట గ్రామానికి చెందిన అజ్మీర అమృతభాయి తనకు వ్యవసాయ రుణం పునరుద్ధరించాలని కోరుతూ అర్జీ సమర్పించారు. కాగజ్ నగర్ మండలం గన్నారం గ్రామానికి చెందిన నేర్పల్లి పోషం తాను సాగు చేస్తున్న భూమికి పట్టా ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. ప్రధాన మంత్రి జన్ మన్ పథకం క్రింద జిల్లాలోని పివిటిజిలకు ఇండ్లు మంజూరు చేయాలని కోరారు. వాంకిడి మండలం పిప్పర్ గొంది గ్రామానికి చెందిన రాథోడ్ గులాబ్ తాను మాజీ నక్సలైట్ అని, లొంగిపోయానని, తనకు ఉపాధి కల్పించాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ప్రజావాణి కార్యక్రమంలో అందిన దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పరిశీలించి త్వరగా పరిష్కరించే విధంగా సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో కృషి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత శాఖల అధికారులు, అర్జీదారులు పాల్గొన్నారు.



## విద్యార్థులు చదువుతో పాటు
# క్రీడల్లోనూ రాణించాలి

**మందమర్రి, నవంబర్ 3 (ప్రభాత సమాచారం)**
విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లోనూ రాణించాలని, క్రీడల ద్వారా దేహదారుడ్యం పెంపొందడంతో పాటు జీవితంలో ఉన్నత స్థాయికి చేరవచ్చని జిల్లా స్కూల్ గేమ్ ఫెడరేషన్ కార్యదర్శి ఎండి యాకుబ్ అన్నారు. మండల కేంద్రంలోని ఆదర్శ పాఠశాలలో జోనల్ స్థాయి అండర్ 17 కరాటే జట్టు ఎంపిక పోటీలను ఆయన ప్రారంభించి మాట్లా డారు. విద్యార్థులు పాఠశాల స్థాయిలో క్రీడల్లో ప్రావీణ్యం సంపాదించాలని తద్వారా రాష్ట్ర, జాతీయస్థాయి క్రీడాకారులుగా రాణిస్తారన్నారు. ఈ పోటీలకు ఉమ్మడి అదిలాబాద్ జిల్లా వ్యాప్తంగా సుమారు 60 మంది క్రీడాకారులు పాల్గొన్నారు. జోనల్ స్థాయిలో ఎంపికైన విద్యార్థులు త్వరలో పెద్దపల్లి జిల్లాలో జరగనున్న రాష్ట్ర స్థాయి జట్టు ఎంపిక పోటీలలో పాల్గొంటారని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆదర్శ పాఠశాల వైస్ ప్రిన్సిపాల్ పెద్దన్న, పిడి చిన్నక్క, పోటీల నిర్వాహకులు రంగు శ్రీనివాస్, సీనియర్ కరాటే మాస్టర్లు హరికృష్ణ, వెంకటేష్, నరేష్, సాహిత్, వంశి పాల్గొన్నారు.


## ఉత్తమ ఉద్యోగులకు
# బహుమతుల అందజేత



**మందమర్రి, నవంబర్ 3 (ప్రభాత సమాచారం)**
ఏరియాలోని కేకే ఓసీపీలో అత్యుత్తమ పనితీరు కనబరిచిన ఉద్యోగులకు కేకే ఓసీ ప్రాజెక్ట్ అధికారి ఎం మల్లయ్య బహుమతులు అందజేశారు. కేకే ఓసీలో సోమవారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన బహుమతులు అందచేసి మాట్లాడారు. కెకె ఓసి ప్రాజెక్టు అభివృద్ధి కోసం అంకితభావం, క్రమశిక్షణతో పనిచేసిన ఉద్యోగులను ప్రోత్సహించే లక్ష్యంతో ఉద్యోగులకు బహుమతులు అంద చేసినట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో ప్రాజెక్ట్ ఇంజనీర్ వెంకటవంశీధర్, మేనేజర్ రామ రాజు, సిఎంఒఎఐ ఏరియా అధ్యక్షులు రమేష్, ఏఐటియుసి నాయకులు కంది శ్రీనివాస్, ప్రాజెక్ట్ అధికారులు పాల్గొన్నారు.

## జూబ్లీహిల్స్ ఎన్నికల
# ప్రచారంలో ఎమ్మెల్యే ఏలేటి

**నిర్మల్, నవంబర్ 3 (ప్రభాత సమాచారం)**
హైదరాబాదులోని జూబ్లీహిల్స్‌లో జరుగుతున్న ఉపఎన్నికల్లో ఆ పార్టీ అభ్యర్థి దీపక్ రెడ్డికి మద్దతుగా నిర్మల్ ఎమ్మెల్యే మహేష్ రెడ్డి స్థానిక బిజెపి నాయ కులు సోమవారం విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. ఇంటింటికి వెళ్లి కాంగ్రెస్ పార్టీ మోసాలను వివరించి బిజెపి గెలిస్తే కలిగే ప్రయోజనాలను వివరించారు.



# నిబంధనల ప్రకారం కొనుగోలు ప్రక్రియ నిర్వహణ



## మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

**లక్షెట్టిపేట, నవంబర్ 3 (ప్రభాత సమాచారం)**
నిబంధనల ప్రకారం పత్తి కొనుగోలు ప్రక్రియ నిర్వహించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. సోమవారం లక్షెట్టిపేట మండల కేంద్రంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ పరిధిలోని వెంకటేశ్వర కాటన్ మిల్ లో సిసిఐ పత్తి కొనుగోలు కేంద్రాన్ని జిల్లా వ్యవసాయ శాఖ అధికారి సురేఖ, జిల్లా మార్కెటింగ్ అధికారి షాహబోద్దీన్, సిసిఐ అధికారులు, మండల తహసిల్దార్ దిలీప్ కుమార్ లతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రైతు సంక్షేమంలో భాగంగా ప్రభుత్వం సి సి ఐ ద్వారా కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి మద్దతు ధర చెల్లించి రైతుల వద్ద నుండి పత్తి కొనుగోలు చేయడం జరుగుతుందని తెలిపారు. 2025- 26 సంవత్సరంలో మద్దతు ధర క్రింద సి.సి.ఐ. కు పత్తి విక్రయించేందుకు ప్రభుత్వం ప్రారంభించిన కపాస్ కిసాన్ యాప్ లో రైతులు తమ వివరాలు నమోదు చేసుకుని, పత్తి విక్రయానికి స్లాట్ బుక్ చేసుకునే విధంగా రైతులకు అవగాహన కల్పించాలని తెలిపారు. ఈసారి ఎల్ 1, ఎల్ 2, ఎల్ 3 స్థాయిలలో స్లాట్ బుకింగ్ చేయడం జరుగుతుందని, ప్రతి స్థాయిలో 75 శాతం స్లాట్ లు బుక్ అయిన తర్వాత స్థాయిలో బుకింగ్ ఓపెన్ అవుతుందని, రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. నిబంధనల ప్రకారం పత్తిలో 8 నుండి 12 తేమ శాతం, ఇతర అంశాలను పరిగణలోకి తీసుకుని రైతుల వద్ద నుండి పత్తి కొనుగోలు చేయాలని సూచించారు. పత్తి కొనుగోలుతో పాటు వరి ధాన్యం కొనుగోలు ప్రక్రియను జిల్లాలో చేపట్టడం జరుగుతుందని, రైతులు నిబంధనల ప్రకారం నాణ్యమైన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తీసుకురావాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్, సంబంధి అధికారులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.



# ఘనంగా భీమన్న జాతర

**మామడ, నవంబర్ 3 (ప్రభాత సమాచారం)**
నిర్మల్ జిల్లా మామడ మండలం పొన్కల్ గ్రామంలో శ్రీ గుండ్ల గుట్ట భీమన్న దేవుని జాతర సోమవారం ఘనంగా నిర్వహించారు. గత నాలుగు రోజులుగా కొనసాగిన జాతర ఆదివారం సాయంత్రం భీమన్న దేవుని గజాలను గోదావరి జలాలతో శుద్ధిచేసి సోమవారం ఉదయం బండారి బసంతంతో జాతర ముగించారు. ఈ జాతరకు భక్తులు వేలాది సంఖ్యలో తరలివచ్చి మొక్కులు చెల్లించుకున్నారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఉండేందుకు గ్రామ అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో అన్ని ఏర్పాట్లు చేశారు.

# సీసీ రోడ్డు నిర్మాణానికి భూమి పూజ

**జన్నారం, నవంబర్ 3 (ప్రభాత సమాచారం)**
జన్నారం మండలంలోని అన్ని గ్రామాల్లో సీసీ రోడ్లు నిర్మిస్తామని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ముజా ఫర్ అలీఖాన్ అన్నారు. సోమవారం తిమ్మాపూర్ గ్రా మంలో రూ.40 లక్షల వ్యయంతో నూతనంగా నిర్మిం చే సీసీ రోడ్డు, సైడ్ డ్రైన్ నిర్మాణాలకు భూమి పూజ చేశారు. ఆయనతో పాటు మాజీ ఎంపీపీ శంకరయ్య, ఏఎంసీ డైరెక్టర్ ప్రదీప్ తదితరులు ఉన్నారు.

# ప్రజావాణి సమస్యలకు పరిష్కార వేదిక

**జన్నారం, నవంబర్ 3 (ప్రభాత సమాచారం)**
ప్రజా సమస్యలను పరిష్కరించడానికే ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని జన్నారం ఎంపీడీవో ఉమర్ షరీఫ్ తెలిపారు. సోమవారం ఎంపీడీవో కార్యాలయ ఆవరణలో ప్రజల నుంచి వచ్చిన అర్జీలను స్వీకరించి పరిశీలించారు. ప్రజల సమస్యలను వీలైనంత త్వరగా పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో ప్రభుత్వ అధికారులు పాల్గొన్నారు.

# పూర్వ విద్యార్థుల సమ్మేళనం

**మందమర్రి, నవంబర్ 3 (ప్రభాత సమాచారం)**
పట్టణంలోని శ్రీ రాఘవేంద్ర ఉన్నత పాఠశాలలో 1996-97లో 10వ తరగతి పూర్తి చేసిన పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఘనంగా నిర్వహించారు. పట్టణంలో సోమవారం నిర్వహించిన కార్యక్రమంలో పూర్వ విద్యార్థులందరు చిన్ననాటి మధుర స్మృతులను గుర్తు చేసుకున్నారు. బాల్య మిత్రులందరు పరస్పరం ఆలింగణం చేసుకుని ఒకరి యోగక్షేమాలు మరొకరు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా పాఠశాలలో గడిపిన చిన్ననాటి మధురానుభూతులను నెమరు వేసుకు న్నారు. ఈ సందర్భంగా విద్యాబుద్దులు నేర్పి ప్రయోజకులుగా తీర్చిదిద్దిన ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించి జ్ఞాపికలు



అందజేశారు. అనంతరం పూర్వ విద్యార్థులు మాట్లాడుతూ సుదీర్ఘ కాలం అనంతరం బాల్య మిత్రులు కలుసుకొని ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొనడం జీవితంలో మరిచిపోలేని దన్నారు. ఈ సందర్భంగా నిర్వహించిన సాంస్కృ తిక కార్య క్రమాలు పలువురిని ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో అప్పటి పాఠశాల వైస్ ప్రిన్సిపల్ శంకర్, ఉపాధ్యాయులు శ్రీలక్ష్మి, భారతి, కుమార్, శ్రీదేవి, సత్య, మధు పాల్గొన్నారు.

# సమస్యలు పరిష్కరించాలని ధర్నా

**నిర్మల్, నవంబర్ 3 (ప్రభాత సమాచారం)**
ప్రభుత్వ పాఠశాలలో పనిచేస్తున్న స్కావెంజర్ల సమస్యలు పరిష్కరించి వేతనాలు పెంచాలని కోరుతూ సిఐటియు స్కావెంజర్ల సంఘం ఆధ్వర్యంలో సోమవారం కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. నాయకులు సురేష్ మాట్లాడుతూ స్కావెంజర్లు 2024 సంవత్సరంలో 4 నెల వేతనం ఇవ్వలేదు. వేతనం వెంటనే విడుదల చేయాలి. ప్రతి నెల నెల సకాలంలో వేతనాలు అందించాలి. జిల్లాలో 700 మంది స్కావెంజర్స్ పనిచేస్తున్నారు ఎక్కడ పూర్తి వేతనం ఇవ్వడం లేదు, వేతనం 3000 రూపాయలు మాత్రమే, కాని వేతనంలో కోతలు పెడుతున్నారు 2000-2500 రూపాయలు ఇస్తున్నట్టు తెలిపారు. పాఠశాల విద్యార్థుల సంఖ్యను బట్టి కాకుండా ప్రతి సర్వీస్ పర్సన్ వేతనం పెంచాలి.





## బిల్లులు చెల్లించకుంటే
# పనులు నిలిపివేస్తాం

### బిల్డర్ అసోసియేషన్ ఆఫ్ ఉమ్మడి అదిలాబాద్ జిల్లా ఛైర్మన్ రామారావు

**ఆసిఫాబాద్, నవంబర్ 3 (ప్రభాత సమాచారం)**
కాంట్రాక్టులు చేసిన పనులకు బిల్లులు చెల్లించకుంటే డిసెంబర్ నుంచి పనులు నిలిపివేస్తామని బిల్డర్ అసోసియేషన్ ఆఫ్ ఉమ్మడి అదిలాబాద్ జిల్లా ఛైర్మన్ రామారావు హెచ్చరించారు. సోమవారం బిల్డర్ అసోసియేషన్ ఆఫ్ ఉమ్మడి అదిలాబాద్ జిల్లా ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ వెంకటేష్ ధోత్రేతో పాటు పలుశాఖల అధికారులకు కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 20 నెలలు గడుస్తున్నా కాంట్రాక్టర్లకు బిల్లులు చెల్లించే విషయంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని తెలిపారు. ఇప్పటికై బిల్లుల విషయమై మంత్రులు, సీఎంను పలుమార్లు కలిసి విన్నవించడం జరిగింది. ఇస్తామని చెప్పి కాలయాపన చేస్తున్నారని వాపోయారు. నవం బర్ 30లోపు తమ బిల్లుల చెల్లించకుంటే డిసెంబర్ నుంచి పనులు నిలిపివేస్తామని హెచ్చరించారు.

## మున్నూరుకాపు కల్యాణ
# మండపం నిర్మాణానికి భూమి పూజ



**లోకేశ్వరం, నవంబర్ 3 (ప్రభాత సమాచారం)**
లోకేశ్వరం మండలంలోని పోట్‌పెల్లి గ్రామంలో మున్నూరుకాపు సంఘం ఆధ్వర్యంలో కళ్యాణ మండపం నిర్మాణానికి భూమి పూజ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముధోల్ నియోజకవర్గ మున్నూరుకాపు సంఘం అధ్యక్షుడు రమేశ్, మాజీ జడ్పీ చైర్మన్ అశోక్, లోకేశ్వరం మండల అధ్యక్షుడు మంద లింగన్న, కుంటాల మాజీ సహకార సంఘం పరిమితి చైర్మన్ లక్ష్మణ్, మాజీ సర్పంచ్ మహేందర్, ధర్మపురి, లింగయ్య, నర్సయ్య, సత్యనారాయణ, జి. సాయన్న, బి. నరేష్, ఏ. భోజన్న, బి. సేనాపతి, జి. సాయిరాం, సాయన్న, గంగాధర్, నర్సయ్య, గణేష్, చిన్నయ్య, బి. రాములు గార్లు పాల్గొన్నారు.

## పంట దిగుబడి రాక రైతు ఆత్మహత్య...

**తలమడుగు, నవంబర్ 3 (ప్రభాత సమాచారం)**



పంట దిగుబడి రాదేమో అని మనస్థాపానికి గుర్రై రైతు ఆత్మహత్య చేసుకున్న ఘటన తలమడుగు మండలంలో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. మండలంలోని రుయ్యాడి గ్రామానికి చెందిన కుమ్మరి ప్రేమేందర్ ఈ ఏడాది ఆరు ఎకరాలు వ్యవసాయ భూమిని కౌలు తీసుకొని పంట పండించారు. కానీ అధిక వర్షాల వల్ల చేతికొచ్చే పంట నేల రాలిపోవడంతో ఆ రైతు మనస్థాపానికి గుర్రై ఆదివారం మధ్యాహ్నం పురుగుల మందు తాగి పడిపోయాడు. దీంతో కుటుంబ సభ్యులు గమనించి ఆదిలాబాద్ రిమ్స్‌కు తరలించగా చికిత్స పొందుతూ ప్రేమేందర్ మృతి చెందినట్లు ఎస్సై రాధిక తెలిపారు.

# ప్రజావాణి దరఖాస్తులను త్వరగా పరిష్కరించాలి





### మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

**మంచిర్యాల, నవంబర్ 3 (ప్రభాత సమాచారం)**
ప్రజావాణి కార్యక్రమంలో అందిన దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పరిశీలించి త్వరగా పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. సోమవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) పి. చంద్రయ్య, మంచిర్యాల రాజస్వ మండల అధికారి శ్రీనివాస్ రావు లతో కలిసి అర్జీదారుల నుండి దరఖాస్తులు స్వీకరించారు. తాండూర్ మండలం గోపాల్ వాడకు చెందిన రౌతు మంగమ్మ, మంచిర్యాల పట్టణం హమాలీవాడకు చెందిన సూరం మల్లయ్య తమకు వృద్ధాప్య పింఛను ఇప్పించాలని కోరుతూ వేరువేరుగా దరఖాస్తులు అందజేశారు. దండేపల్లి మండలం ధర్మారావుపేట గ్రామానికి చెందిన కొల్లూరి సుగుణ తన ఇంటి స్థలంలో వేరొక వ్యక్తి చేపట్టిన ఇందిరమ్మ ఇంటి నిర్మాణ పనులను నిలుపుదల చేసి అక్రమ నిర్మాణానికి పాల్పడిన వారిపై చర్యలు తీసుకొని తనకు న్యాయం చేయాలని కోరుతూ అర్జీ సమర్పించారు. మంచిర్యాల పట్టణం శ్రీ శ్రీ నగర్ కు చెందిన జాడి రాజమల్లు తాను మంచిర్యాల మండల తహసిల్దార్ కార్యాలయంలో ఆర్ టి ఐ చట్టం ప్రకారం సమాచారం కోసం దరఖాస్తు చేసుకున్నానని, ఇప్పించాలని కోరుతూ అర్జీ సమర్పించారు. నస్పూర్ మండలం లోని శ్రీరాంనగర్ కు చెందిన ఎర్రం నర్సయ్య, సందవేని మల్లయ్య తమకు జీరో బిల్లు పథకం వర్తింపచేయాలని కోరుతూ వేరువేరుగా దరఖాస్తులు అందజేశారు. హాజీపూర్ మండలం పద్దనపల్లి గ్రామానికి చెందిన కాంపెల్లి విజయ్ సాగర్ తమ నివాస ప్రాంతాలలో పందుల వలన ఇబ్బందులు పడుతున్నామని, సమస్య పరిష్కరించి తమను ఆదుకోవాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. జైపూర్ మండలం ముదిగుంట గ్రామానికి చెందిన గోదారి లక్ష్మణ్ మండలంలోని నర్వ గ్రామ శివారులోని తమ భూములు రెవెన్యూ రికార్డులలో ఇతరుల పేరిట చూపుతుందని, సమగ్ర విచారణ జరిపి తమ పేరిట మార్పు చేయాలని కోరుతూ అర్జీ సమర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజావాణి కార్యక్రమంలో అందిన దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పరిశీలించి త్వరగా పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# బుగ్గ దేవాలయంలో కార్తీక సందడి


**బెల్లంపల్లి, నవంబర్ 3 (ప్రభాత సమాచారం)**
మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి కన్నాల శ్రీ బుగ్గ రాజరాజేశ్వర స్వామి దేవస్థానం రెండవ కార్తీక సోమవారం అశేష భక్తజనులతో కిక్కిరిసింది. నియోజకవర్గంలోని అన్ని మండలాల నుండి పెద్ద ఎత్తున భక్తులు శివాలయానికి చేరుకొని రాజరాజేశ్వరునికి భక్తితో మొక్కులు చెల్లించారు. ఉదయం 7 గంటల నుండి శివాలయానికి పోటెత్తారు. రెండవ కార్తీక సోమవారం సందర్భంగా ఆలయంలో శ్రీ వాసవి, హనుమాన్ భజన బృందం సభ్యులు భజన పాటలతో ఆధ్యాత్మికతను పెంపొందించారు. మహిళలు కోనేటిలో పుణ్యస్నానాలు ఆచరించి భారీగా కార్తీకదీపాలను వెలిగించారు. అర్చకులు సతీష్ శర్మ ఆధ్వర్యంలో వేదమంత్రోచ్చరణల మధ్య భక్తులు శివలింగానికి జల, క్షీరాభిషేకాలు చేశారు.



# పంట కొనుగోళ్లపై పరిమితులు ఎందుకు



**భీంపూర్, నవంబర్ 3 (ప్రభాత సమాచారం)**
రైతు పండించిన పంటలను ఆంక్షలు లేకుండా కొనుగోలు చేయాలని బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాధవ్ అన్నారు. సోయా బీన్, పత్తికి విధించిన పరిమితులు రైతులకు నష్టమని పేర్కొన్నారు. కిసాన్ యాప్ బుకింగ్ బాధ్యత ఏఈవో లకే అప్పగించాలని సూచించారు. భీంపూర్ మండల కేంద్రం లోని మార్కెట్ యార్డులో నాఫెడ్ ఆధ్వర్యంలోని మార్కుఫెడ్ పర్యవేక్షణలో పాక్స్ ద్వారా సోయాబీన్, మక్క కొనుగోలు కేంద్రాన్ని సోమవారం డీసీసీబీ చైర్మన్ అడ్డి బోజరెడ్డి తో కలిసి ఎమ్మెల్యే ప్రారంభించారు. పంట విక్రయానికి తీసుకువచ్చిన రైతులను సన్మానించారు. డీసీసీబీ చైర్మన్ మాట్లాడుతూ.. రైతులకు అందుబాటులో కొనుగోలు జరగాలనే ఉద్దేశ్యం తో భీంపూర్ మండల కేంద్రంలో కొను గోలు కేంద్రాన్ని ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. అర్లి(టి) లో కూడా త్వరలో పంట కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభి స్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఆత్మ చైర్మన్ కామన్వార్ అశోక్, పీఏసీఎస్ వైస్ చైర్మన్ ధనుంజయ్ , ఎంపీడీఓ గోపాలకృష్ణ రెడ్డి, సీఈవో కేశవ్, మార్కెటింగ్ అధికారులు స్వర్ణలత, పీఏసీఎస్ డైరెక్టర్లు అశోక్ రెడ్డి, రమేష్, మాజీ వైస్ ఎంపీపీ లస్మన్న, కెమ శ్రీకాంత్, పెండెపు కృష్ణ యాదవ్,, నరేందర్ యాదవ్, మురళి యాదవ్, లింబాజి , కళ్లెం శ్రీనివాస్ రెడ్డి, ముకుంద్ సంతోష్ తదితరులు పాల్గొన్నారు. తొలిసారిగా మండలంలో పంట కొనుగోలు కేంద్రాన్ని ఏర్పాటు చేయడం పట్ల రైతులు హర్షం వ్యక్తం చేశారు.




# పోలీసుల ప్రజావాణి

**నిర్మల్, నవంబర్ 3 (ప్రభాత సమాచారం)**
నిర్మల్ జిల్లా ఎస్పీ కార్యాలయంలో సోమవారం జిల్లా ఎస్పీ జానకి షర్మిల ఆధ్వర్యంలో పోలీసుల ప్రజావాణి నిర్వహించారు. వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజల నుండి అర్జీలను స్వీకరించిన జిల్లా ఎస్పీ వారి సమస్యలను ఓపికగా విని పరిష్కరించేందుకు తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. కుటుంబ సమస్యలు కౌన్సిలింగ్ లేదారా కౌన్సిలింగ్ ద్వారా పరిష్కారం చేపట్టడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా పోలీసు అధికారులు పాల్గొన్నారు.

## ఆదివాసుల భూముల
# జోలికి వస్తే సహించేది లేదు

**ఆసిఫాబాద్, నవంబర్ 3 (ప్రభాత సమాచారం)**
కొమరం భీం జిల్లా కేంద్రంలోని జిల్లా కలెక్టర్, ఎస్పీలకు సోమవారం భూపాధితులతో కలిసి వినతి పత్రం సమర్పించిన ఆదివాసీ కొలవార్ రాష్ట్ర అధ్యక్షులు బుర్స పొచ్చయ్య అనంతరం ఆదివాసీ కొలవార్ రాష్ట్ర అధ్యక్షులు బుర్స పొచ్చయ్య మాట్లాడుతూ కాగజ్‌నగర్ మండలంలోని గన్నారం గ్రామానికి చెందిన నేర్పల్లి పొశం, కన్నేపెల్లి బాపు, కన్నేపెళ్ళి పోశం వారియొక్క పట్ట భూములను భూకబ్జా దారులు మాజీ మున్సిపల్ కౌన్సిలర్ కనుకుంట్ల రమణ మరియు బెంగాలీ వ్యక్తి కౌశిక్ వీరిద్దరూ మా ఆదివాసీ కొలవార్‌ల భూములను కబ్జా చేయడం జరిగిందని, భూములను సాగు చేసేందుకు వెళ్తే భయభ్రాంతులకు గురి చేస్తున్నారన్నారు. జిల్లా కలెక్టర్ జిల్లా ఎస్పీ చొరవ తీసుకొని భూకబ్జా దారులపై ఎస్సీ ఎస్టీ కేసు నమోదు చేసి ఆదివాసి గిరిజన భూబాధితులకు న్యాయం చేయాలన్నారు.



# మత్స్యకారుల సంక్షేమం దిశగా చేప పిల్లల పంపిణీ





**మంచిర్యాల, నవంబర్ 3 (ప్రభాత సమాచారం)** రాష్ట్రంలో మత్స్యకారుల సంక్షేమం కోసం ప్రభుత్వం చేప పిల్లల పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టిందని రాష్ట్ర పశు సంవర్ధక, మత్స్య, పాడి పరిశ్రమ, క్రీడా యువజన శాఖ మంత్రి వాకిటి శ్రీహరి అన్నారు. సోమవారం హైదరాబాద్ నుండి ఉన్నతాధికారులతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల కలెక్టర్లు, అదనపు కలెక్టర్లు, మత్స్యశాఖ అధికారులు, సంబంధిత అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర మంత్రి మాట్లాడుతూ మత్స్యకారుల సంక్షేమం కోసం ప్రభుత్వం చేపడుతున్న చర్యలలో భాగంగా చేప పిల్లల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహిస్తుందని తెలిపారు. ఇందు కొరకు 122.22 కోట్ల రూపాయలను కేటాయించి 83.86 కోట్ల చేప పిల్లలను 26 వేల 357 నీటి వనరులలో వదిలేందుకు ప్రణాళికలు సిద్ధం చేయడం జరిగిందని తెలిపారు. జిల్లా మత్స్యశాఖ ఆధ్వర్యంలో రూట్ మ్యాప్ రూపొందించుకుని ఆ ప్రకారంగా చేప పిల్లలను పంపిణీ చేయాలని, ఎలాంటి అభియోగాలకు ఆస్కారం లేకుండా పారదర్శకంగా ప్రక్రియ నిర్వహించాలని తెలిపారు. టి మత్స్య యాప్ లో ప్రతి రోజు వివరాలను నవీకరించాలని, ఈ నెల 20వ తేదీలోగా ప్రక్రియ పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. 7 లక్షల టన్నుల చేపల ఉత్పత్తి లక్ష్యంగా నిర్దేశించడం జరిగిందని, పార్టీలకు అతీతంగా ప్రజా ప్రతినిధులను ఆహ్వానించి వారి సమక్షంలో చేప పిల్లల పంపిణీ ప్రక్రియ నిర్వహించాలని తెలిపారు. జిల్లాలలో చేపల రిటైల్ మార్కెట్ కు అనువైన స్థలాలను గుర్తించి ఏర్పాటు చేసే విధంగా మత్స్యకారులను ప్రోత్సహించాలని తెలిపారు. జిల్లాలోని లక్షెట్టిపేట మండల తహసిల్దార్ కార్యాలయం నుండి జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ 2025 - 26 సంవత్సరానికి గాను 223.93 లక్షల చేప పిల్లలు పెంచేందుకు ప్రతిపాదన సిద్ధం చేయడం జరిగిందని తెలిపారు. జిల్లాలోని 380 చెరువులు/రిజర్వాయర్లు ఉన్నాయని, వీటిలో 369 సీజనల్ చెరువులలో 115.65 లక్షల 35- 40 మిల్లీమీటర్ల చేప పిల్లలు, 5 పేరినియల్, 6 రిజర్వాయర్లలో 108.28 లక్షల 80- 100 మిల్లీమీటర్ల చేప పిల్లలను వదలడం కొరకు నిర్ణయించడం జరిగిందని తెలిపారు. మత్స్యకారుల సంక్షేమం దిశగా ప్రభుత్వ నిబంధనల ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు.



## డబుల్ బెడ్‌రూం ఇండ్ల పంపిణీకి ఏర్పాట్లు చేయాలి

### ఆదిలాబాద్ జిల్లా కలెక్టర్ రాజర్షి షా

**ఆదిలాబాద్, నవంబర్ 3 (ప్రభాత సమాచారం)** రెండు పడక గదుల ఇళ్లను ఈ నెలాఖరుకల్లా అర్హులైన లబ్ధిదారులకు పంపిణీ చేసేలా అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ రాజార్షి షా అధికారులను ఆదేశించారు. సోమవారం సాయంత్రం కలెక్టరేట్ సమావేశ మందిరంలో కెఆర్కే, మావలలోని రెండు పడక గదుల ఇళ్ల కేటాయింపు, మౌలిక సదుపాయాల కల్పన, మరమ్మతుల పనులపై సంబంధిత శాఖల అధికారులతో కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, కెఆర్కే కాలనీ, మావలలో నిర్మించిన 982 రెండు పడక గదుల ఇళ్లను నవంబర్ నెలాఖరుకల్లా లబ్ధిదారులకు అందజేయాలన్నారు. ఇందుకోసం త్రాగునీరు, విద్యుత్, రోడ్లు వంటి మౌలిక సదుపాయాల పనులను వేగవంతంగా పూర్తి చేయాలని విద్యుత్, మున్సిపల్ అధికారులకు సూచించారు. ఇప్పటికే నిర్వహించిన లక్కీ డ్రా ద్వారా 618 మంది లబ్ధిదారులను గుర్తించామని, వార్డ్ ఆఫీసర్లు ఫీల్డ్ వెరిఫికేషన్ పూర్తి చేసి అర్హులు, అనర్హులను తేల్చి జాబితాలను సిద్ధం చేయాలనీ ఆదేశించారు. 1, 2, 3 కేటగిరీల వారీగా జాబితాలలో అర్హులైన నిరుపేదలకు ఇళ్లు అందేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. అదనపు కలెక్టర్ రాజేశ్వర్, విద్యుత్ శాఖ ఎస్ఈ చౌహాన్, ఆర్అండ్‌బీ శాఖ ఈఈ నర్సయ్య, జిల్లా హౌసింగ్ నోడల్ అధికారి షకీర్, మున్సిపల్ కమిషనర్ రాజు పాల్గొన్నారు.



# బాధితులకు సత్వర న్యాయం జరిగేలా చూడాలి

### జిల్లా ఎస్పీ కాంతిలాల్ పాటిల్



**ఆసిఫాబాద్, నవంబర్ 3 (ప్రభాత సమాచారం)** కొమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా పోలీస్ కార్యాలయంలో సోమవారం రోజున జిల్లా ఎస్.పి. కాంతిలాల్ పాటిల్ ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా ఫిర్యాదుదారుల సమస్యలను విని, వాటిని చట్టప్రకారం పరిష్కరించాల్సిందిగా సంబందిత అధికారులకు పలు సూచనలు చేయడమైనది. సోమవారం రోజు ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారుల నుండి అర్జీలను స్వీకరించి వాటిని తక్షణ పరిష్కారం కోసం సంబంధిత డిఎస్పీ,ఎఎస్పీ, సర్కిల్ ఇన్స్పెక్టర్ లతో ఫోన్ లో ద్వారా మాట్లాడి సమస్య స్థితిని మరియు పరిష్కారానికి సూచనలు చేయడం జరిగింది. ప్రజలు నిర్భయంగా, మూడో వ్యక్తి ప్రమేయం లేకుండా ఎలాంటి, పైరవీలు లేకుండా స్వచ్ఛందంగా పోలీసు సేవల్ని వినియోగించుకుంటూ, వారి వారి సమస్యలు చట్ట ప్రకారం పరిష్కరించుకొనేల, పోలీసులు ప్రజలకు మరింత దగ్గరయ్యేలా, శాంతి భద్రతలు పరిరక్షిస్తూ ముందుకు సాగడమే లక్ష్యంగా జిల్లా పోలీస్ శాఖ పని చేస్తుందన్నారు.

# అతివలకు ఆదిలాబాద్ షీ టీం అండ



### ఆదిలాబాద్ జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్

**ఆదిలాబాద్, నవంబర్ 3 (ప్రభాత సమాచారం)** ఆదిలాబాద్ జిల్లా వ్యాప్తంగా అతివలకు అండగా ఆదిలాబాద్ షీ టీం బృందం 24 గంటలు సేవలందిస్తుందని జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ తెలియజేశారు. శనివారం స్థానిక పోలీస్ ముఖ్య కార్యాలయం నందు ఒక ప్రకటన విడుదల చేస్తూ గత నెలలో జిల్లా వ్యాప్తంగా 26 ఫిర్యాదులు అందగా అందులో 12 కౌన్సిలింగ్ కార్యక్రమాల ద్వారా మహిళలకు సేవలు అందించినట్లు తెలిపారు. జిల్లా వ్యాప్తంగా 35 కళాశాలలను పాఠశాలలను సందర్శించి విద్యార్థినీ విద్యార్థులకు బాల్య వివాహాలు మరియు సైబర్ క్రైమ్ ద్వారా మోసపోతున్న సంఘటనలపై వివరించారు. జిల్లా వ్యాప్తంగా 101 హాట్స్పాట్లను ఆకస్మికంగా తనిఖీ చేస్తూ మహిళల వేధింపులను అరికట్టడానికి తమ వంతు పాత్ర ను ఆదిలాబాద్ షీ టీమ్ బృందం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. హాట్స్పాట్ లో తనకి సందర్భంగా 19 రెడ్ హ్యాండెడ్ వ్యక్తులను పట్టుకొని కౌన్సెలింగ్ ద్వారా పెట్టి కేసుల ద్వారా అరికట్టడం జరిగిందని తెలిపారు. ముఖ్యంగా జిల్లాలో షీ టీం పై నమ్మకంతో బాధితులు స్వయంగా సమాచారం అందిస్తూ ఉండడంతో రెండు బాల్యవివాహాలను నిలిపివేయడం జరిగిందని తెలిపారు. జిల్లాలో ఒక ఎఫ్ఐఆర్ కేసు నమోదు చేయడం జరిగిందని తెలిపారు. ముఖ్యంగా షీ టీం బృందావన సభ్యులకు అతివల మోసపోతున్న మరియు బాధింపబడుతున్న సందర్భాలలో ముఖ్యమైనది పెళ్లికి మునుపు ప్రేమ పేరుతో కొందరు ప్రేమికులు ఫోటోలు వీడియోలు తమ సరదా కోసం తీస్తూ తదుపరి ప్రేమ విఫలమైన కారణంగా మహిళలకు బ్లాక్మెయిలింగ్ చేస్తూ, వేధింపులు చేస్తూ ఉండడం జరుగుతుందని వాటిపట్ల మహిళలు, విద్యార్థులు అప్రమత్తంగా ఉండాలని ఎలాంటి చెడు మార్గంలో పయనించకుండా, సక్రమంగా ఉండాలని సూచించారు. అదేవిధంగా షీ %జఐ% టీం బృందం ఆదిలాబాద్ జిల్లా నందు 24 గంటలు సేవలందిస్తుందని దీనికి తోడు జిల్లాలో భరోసా కేంద్రం ప్రారంభమైందని తెలిపారు. షీ టీం బృందాన్ని సంప్రదించాలంటే డయల్ 100 లేదా 8712659953 నంబర్కు సంప్రదించవచ్చని తెలిపారు. మహిళలకు జరుగుతున్న నేరాలపై అఘాయిత్యాలపై దోపిడీలపై ప్రత్యేకంగా జిల్లా షీ టీమ్ బృందం అందుబాటులో ఉంటుందని వారి సేవలను వినియోగించుకోవాలని తెలిపారు.



## ప్రత్యేకలోక్ అదాలత్‌ను విజయవంతం చేయాలి

**ఆదిలాబాద్, నవంబర్ 3 (ప్రభాత సమాచారం)** ఆదిలాబాద్‌లో ఈ నెల 15న నిర్వహించనున్న ప్రత్యేక లోక్ అదాలత్‌ను విజయవంతం చేయాలని జిల్లా ప్రధాన న్యాయమూర్తి ప్రభాకర్ రావు సూచించారు. లోక్ అదాలత్ నిర్వహణ నేపథ్యంలో సోమవారం కోర్టు హాల్లో జిల్లా పోలీసులు, పీపీలతో ప్రత్యేక సన్నాహక సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా పోలీసు అధికారులు సందేహాలను నివృత్తి చేశారు. కేసుల పరిష్కారంలో న్యాయమూర్తులు పూర్తి స్థాయిలో సహకారం అందిస్తారని అన్నారు. ఈ సమావేశంలో న్యాయమూర్తులు కుమార్ వివేక్, లక్ష్మీకుమారి, సీఎం రాజ్యలక్ష్మి, హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రిన్సిపాల్‌పై చర్యలు తీసుకోవాలి



**లోకేశ్వరం, నవంబర్ 3 (ప్రభాత సమాచారం)** మండలం హద్గాం గ్రామానికి చెందిన శృతిక స్థానిక మండల కేంద్రంలోని ఓ ప్రైవేటు స్కూలులో 2వ తరగతి చదువుతుంది. ఆ విద్యార్థిని విచక్షణ రహితంగా చితకబాదిన ప్రిన్సిపాల్‌పై చర్యలు తీసుకోవాలని కోరుతూ.. తెలంగాణ రాష్ట్ర సమాచార హక్కుచట్టం (ఆర్టీఐ)సామాజిక కార్యకర్తల ఫోరం సభ్యులు శనివారం ఎమ్మార్వో కార్యాలయంలో డిప్యూటీ తాహసిల్దార్ రవీందర్‌కు వినతిపత్రం సమర్పించారు. జరిగిన ఘటనపై నిర్లక్ష్యం చేసిన మండల విద్యాధికారిపై విచారణ జరిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర జనరల్ సెక్రెటరీ, సామజిక కార్యకర్త సయ్యద్ కలీం, కాత్రి సతీష్, సయ్యద్ అబీద్ అలీ పాల్గొన్నారు.

## భార్యను హతమార్చిన భర్తకు జీవితఖైదు

**ఆదిలాబాద్, నవంబర్ 3 (ప్రభాత సమాచారం)** భార్యను హత్య చేసిన కేసులో ఓ భర్తకు యావజ్జీవ కారాగార శిక్షతోపాటు రూ.1000 జరిమానా విధిస్తూ జిల్లా ప్రధాన న్యాయమూర్తి కె.ప్రభాకర్ రావు సోమవారం తీర్పును వెలువరించారు. లైజన్ అధికారి తెలిపి న వివరాల ప్రకారం.. నార్నూర్ మండలం కొలాంగూ డకు చెందిన ఆత్రం మారుతి ఈ ఏడాది ఏప్రిల్ 4న తన భార్య ఆత్రం రుక్కుబాయిని అనుమానంతో బండ రాయితో మోది హత్య చేశాడు. అనంతరం అక్కడి నుంచి పరారయ్యాడు. మృతురాలి సోదరుడు గంగారాం ఇచ్చిన ఫిర్యాదు మేరకు నార్నూర్ సీఐ రహీమ్ పాషా కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. దీనిపై 9 మంది సాక్షులను విచారించిన న్యాయమూర్తి శిక్ష ఖరారు చేస్తూ తీర్పును వెలువరించారు.

## సింగరేణి ఆర్అండ్ఆర్ కాలనీలో వసతులపై నిర్లక్ష్యం



**కాసిపేట, నవంబర్ 3 (ప్రభాత సమాచారం)** సింగరేణి కల్యాణి గని ఓపెన్ కాస్ట్‌లో నష్టపోయిన దుబ్బగూడెం గ్రామస్తులకు ఏర్పాటు చేస్తున్న ఆర్అండ్ఆర్ పునరావస కాలనీలో వసతులు కల్పించకుండా నిర్లక్ష్యం చేయడంపై ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేశారు. సోమవారం మంచిర్యాల జిల్లా కాసిపేట మండలంలోని పెద్దనపల్లి శివారులో సింగరేణి చేపడుతున్న ఆర్అండ్ఆర్ కాలనీలో అధికారుల తీరు పట్ల నిరసన వ్యక్తం చేశారు. కనీస మౌలిక వసతులు కల్పించడం లేదని, అనేక సార్లు ఆర్డీవో, జీఎంకు వినతిపత్రం అందించినా పట్టించుకోవడం లేదని ఆరోపించారు. ఇళ్ల నిర్మాణానికి ఎలాంటి వసతులు కల్పించడం లేదని మండి పడ్డారు. ప్రజలకిచ్చిన హామీలు ఎగ్గొట్టేందుకుచూస్తున్నారని విమర్శించారు. అధికారులు మారినప్పుడల్లా వినతిపత్రాలు ఇస్తున్నామని వెల్లడించారు. ఆర్అండ్ఆర్ కాలనీ పూర్తి అయ్యే వరకు ప్రత్యేక అధికారిని నియమించాలని డిమాండ్ చేశారు. దుబ్బగూడెం నిర్వాసితుల స్థలాలకు చాలా వరకు పరిహారం అందించడం లేదన్నారు. పెరడి భూములకు ఇస్తామన్న పరిహారం కూడా ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఏజన్సీలో ఎస్సీ, బీసీలకు చెందిన ఇంటి పరిసర భూములకు పరిహారం ఇవ్వబోమని అనడం సరికాదన్నారు. కార్యక్రమంలో గ్రామ కమిటీ నాయకులు గోనెల శ్రీనివాస్, శ్రీలత, గ్రామస్థులు సుమలత, రామటెంకి వినయ్ తదితరులు పాల్గొన్నారు.

# అదుపు తప్పితే అంతే సంగతి

## పట్టించుకోని అధికారులు

## రహదారి కోతకు గురై ఏర్పడిన గుంత

**లోకేశ్వరం, నవంబర్ 3 (ప్రభాత సమాచారం)**
లోకేశ్వరం మండలం కనకపూర్ బస్టాండ్ సమీపంలో అధ్వానంగ మారిన కనకాపూర్ నుండి ముధోల్ వెళ్లే ప్రధాన రహదారిపై ఏర్పడిన గుంత కారణంగా ఆదమరిచి ప్రయాణిస్తే అధోగతి పాలవ్వడం ఖాయమని అంటున్నారు గ్రామస్తులు,ప్రయాణికులు.భారీ వర్షాల కారణంగా రహదారి కొట్టుకుపోయి మోకాళ్ళ లోతు గుంతలు పడి ప్రమాదకరంగా మారింది.నిత్యం ప్రయాణం చేసే వారికే మోటార్ సైకిల్ పై నుంచి పడి లేచే తిప్పలు తప్పడం లేదు, ఇక ఎవరైనా తెలియని వారు ఇటువైపు నుంచి ద్విచక్ర వాహనంపై వెళ్తే ఎలా ఉంటుందో



చెప్పనక్కర్లేదు.రోడ్డు విషయం గురించి ఎన్నిసార్లు చెప్పిన అధికారులు పట్టించుకోవడంలేదని ప్రాణాల మీదికి వచ్చేంతవరకు పట్టించుకోరా...? అని గ్రామస్తులు



ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.ఇకనైనా ప్రజల రక్షణార్థం రహదారి పనులు పూర్తిచేసి ప్రమాదాల భారిన పడకుండా చూడాలని కోరుతున్నారు.



## పత్తిని కొనుగోలు

# చేయని అధికారులు

### మొదటి రోజే వెనుదిరిగిన రైతులు

**తాండూర్, నవంబర్ 3 (ప్రభాత సమాచారం)**
మంచిర్యాల జిల్లా తాండూర్ మండలం రేపల్లివాడ మహేశ్వరి జిన్నింగ్ మిల్లులో సీసీఐ ఏర్పాటు చేసిన పత్తి కొనుగోలు కేంద్రాన్ని సోమవారం కలెక్టర్ దీపక్ కుమార్ ప్రారంభించారు. కొనుగోలు ప్రారంభించిన తొలి రోజే పత్తి రైతులకు చేదు అనుభవం ఎదురైంది. తేమ శాతం 12 కంటే ఎక్కువ ఉందని పత్తి కొనుగోలు చేయడానికి వీలుపడదని అధికారులు తెలిపారు. దీంతో రైతులు అధికారులతో వాగ్వాదానికి దిగారు. ఈ ఏడాది అధిక వర్షాల కారణంగా పత్తి పంటతో తీవ్రంగా నష్టపోయామని, ఇక్కడికి వస్తే తేమ శాతం 17 ఉందని కొనుగోలు చేయట్లేదని ఆవేదన వ్యక్తం చేశారు. రేపల్లివాడలోని మహేశ్వరి జిన్నింగ్ మిల్లు కొనుగోలు కేంద్రానికి రెబ్బెన, కన్నెపల్లి, భీమిని, నెన్నెల మండలాల్లోని గ్రామాల నుంచి రైతులు పత్తిని తీసుకెళ్లారు. ఎంత చెప్పినా అధికారులు అంగీకరించకపోవడంతో చేసేదేమి లేక రైతులు వెనుతిరిగి వెళ్లిపోయారు.




## రైలు కిందపడి వ్యక్తి ఆత్మహత్య

**మంచిర్యాల, నవంబర్ 3 (ప్రభాత సమాచారం)**
రైలు కిందపడి ఓ వ్యక్తి ఆత్మహత్యకు పాల్పడిన ఘటన రవీంద్రఖని రైల్వే స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. రైల్వే పోలీసులు తెలిపిన వివరాలిలా ఉన్నాయి. నస్పూర్ మండలం సింగపూర్ గ్రామానికి చెందిన జాన శ్రీనివాస్ (39) ఆదివారం ఇంట్లో కుటుంబ సభ్యులతో గొడవపడి వెళ్లిపోయినట్లు తెలిపారు. సోమవారం ఉదయం మంచిర్యాల రవీంద్రఖని రైల్వే స్టేషన్‌ల మధ్య రైలు కిందపడి ఆత్మహత్యకు పాల్పడినట్లు తెలిపారు. కుటుంబీకులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు రైల్వే జిఆర్‌పి ఎస్.ఐ మహేందర్ తెలిపారు.

## 'పోలీస్ అక్క' కార్యక్రమానికి శ్రీకారం

**ఆదిలాబాద్, నవంబర్ 3 (ప్రభాత సమాచారం)**
పాఠశాల విద్యార్థులకు పోలీసు వ్యవస్థ మరింత చేరువయ్యేందుకు జిల్లాలో నూతన కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది. అందులో భాగంగానే జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ జిల్లాలో మొట్టమొదటిసారిగా పోలీస్ అక్క అనే కార్యక్రమాన్ని రేడు స్థానిక సాంఘిక సంక్షేమ పాఠశాలలో ప్రారంభించనున్నారు.




## భవనంపై నుంచి పడి

# బాలుడి దుర్మరణం

**మంచిర్యాల, నవంబర్ 3 (ప్రభాత సమాచారం)**
ఆడుకుంటున్న సమయంలో కాలు జారి బాలుడు ఐదు అంతస్థుల భవనంపై నుండి కింద పడి దుర్మరణం చెందాడు. మంచిర్యాలలో జరిగిన ఈ ఘటనతో బాలుడి కుటుంబంలో విషాద ఛాయలు అలుముకున్నాయి. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. నిర్మల్ జిల్లా ఖానాపూర్‌కు చెందిన బాలసంకుల రాజా శేఖర్, శృతి దంపతులకు కూతురు సహస్ర, కొడుకు సహార్ష (10). కుటుంబ సభ్యలతో కలిసి నిర్మల్‌లో నివాసం ఉంటూ ఖానాపూర్ తర్లపాడులో ప్రభుత్వ ఉపధ్యాయుడుగా విధులు నిర్వర్తిస్తున్నాడు రాజశేఖర్. అక్టోబర్ 31 నా శృతి సోదరుడి వివాహం మంచిర్యాలలో ఉండగా శృతి తన భర్త, పిల్లలతో కలిసి మంచిర్యాలలోని గౌతమినగర్‌లో గల అవినాష్ అపార్ట్మెంట్‌లో ఉండే తల్లి గారి ఇంటికి వెళ్లారు. పెళ్లి అనంతరం సోమవారం జరిగిన కార్యక్రమంలో భాగంగా భోజనాలు చేసిన పిల్లలు అందరూ



కలిసి అపార్ట్మెంట్‌పై అంతస్తూకు వెళ్లి ఆడుకునే క్రమంలో ప్లాస్టిక్ రేకుపై సహార్ష కాలు వేయడంతో జారీ 5వ అంతస్తూపై నుండి కింద పడ్డాడు. గమనించిన కుటుంబ సభ్యులు జిల్లా కేంద్రంలోని ప్రయివేట్ హాస్పిటల్‌కు తరలించగా అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు తెలపడంతో మృతదేహాన్ని పోస్టు మార్టం నిమిత్తం మంచిర్యాల ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. మృతుడి తండ్రి రాజశేఖర్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి విచారణ చేస్తున్నట్లు సీఐ తెలిపారు.

## బెజ్జూరు మండల కేంద్రంలో ప్రజావాణి ఏర్పాటు చేయాలి



**బెజ్జూర్, నవంబర్ 3 (ప్రభాత సమాచారం)**
బెజ్జూర్ మండల కేంద్రంలో మండల స్థాయి అధికారులతో ప్రజావాణి కార్యక్రమాన్ని ఏర్పాటు చేసి దరఖాస్తులు స్వీకరించాలని పద్మశాలి సంఘం మండల అధ్యక్షులు సామల తిరుపతి ఒక ప్రకటనలో కోరారు. జిల్లా కేంద్రంలో జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పీ ,డివిజన్ కేంద్రంలో అదనపు కలెక్టర్ ప్రజావాణి నిర్వహిస్తున్నట్లుగానే మండల కేంద్రంలో మండల స్థాయి అధికారులు ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించినట్లయితే మండల స్థాయిలో ఉన్నటువంటి సమస్యలను ప్రజలు మండల స్థాయి అధికారుల దృష్టికి తీసుకు వెళ్లేందుకు వినతి పత్రాలు సమర్పించడం జరుగుతుందని, దీంతో మండల స్థాయి సమస్యలు పరిష్కారమయ్యే అవకాశం ఉంటుందని ఆయన అభిప్రాయం వ్యక్తం చేశారు. ప్రతి సమస్య జిల్లా స్థాయి, డివిజనల్ స్థాయి అధికారుల దృష్టికి తీసుకువెళ్లడం దూర భారం వల్ల సమస్యలు ఎదుర్కోవడంతో సమస్యలున్న ప్రజలకు భారంగా మారుతుందని, దీన్ని దృష్టిలో పెట్టుకొని ప్రతి సోమవారం ప్రజావాణి కార్యక్రమాన్ని మండల కేంద్రం ఏర్పాటు చేయాలని మండల కోరారు.

## రోడ్డు భద్రత నియమాలు పాటిస్తే

# ప్రమాదాలు జరగవు

### ఏసీపీ రవి కుమార్



**కాసిపేట, నవంబర్ 3 (ప్రభాత సమాచారం)**
భద్రత నియమాలు పాటిస్తే ప్రమాదాలు జరగవని బెల్లంపల్లి ఏసీపీ రవి కుమార్ అన్నారు. సోమవారం మంచిర్యాల జిల్లా కాసిపేట పోలీస్ స్టేషన్ పరిధిలోని సోమగూడెంలో ఎస్సై ఆంజనేయులు ఆధ్వర్యంలో రోడ్డు భద్రతపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామస్థులతో ప్రతిజ్ఞ చేయించారు. ఏసీపీ మాట్లాడుతూ ప్రస్తుతం జరుగుతున్న రోడ్డు ప్రమాదాలు కలవరానికి గురిచేస్తు న్నాయని అన్నారు. అయితే వాహనదారులు అజాగ్రత్త, అతివేగంగా వాహనాలను నడపడంతోనే మనుషుల ప్రాణాలు గాల్లో కలుస్తున్నాయని పేర్కొన్నారు. డ్రైవింగ్‌లో తొందరపాటు తగదని సూచించారు. హెల్మెట్ లేకుండా ప్రయాణించడం, మద్యం సేవించి వాహనాలు నడపడం, సీటు బెల్ట్ ఉపయోగించకపోవడం, సెల్ ఫోన్ వినియోగిస్తూ డ్రైవింగ్ చేయడం, అతి వేగంగా, నిర్లక్ష్యంగా వాహనాలు నడపడం వంటి చర్యలు ప్రమాదాలకు దారితీస్తుందన్నారు. ఈ సందర్భంగా ప్రొజెక్టర్ ద్వారా భద్రత చర్యలను వివరించారు . ఈ కార్యక్రమంలో మందమర్రి సీఐ శశిధర్ రెడ్డి, కాసిపేట ఎస్సై ఆంజనేయులు, పోలీస్ సిబ్బంది, నాయకులు, స్థానికులు పాల్గొన్నారు.



## రోడ్డు సర్వే పనులను అడ్డుకున్న రైతులు

**జైపూర్, నవంబర్ 3 (ప్రభాత సమాచారం)**
మంచిర్యాల జిల్లా జైపూర్ మండలంలోని శివ్వారం - మంథని మధ్య గోదావరి నదిపై నూతనంగా ఏర్పాటు చేయనున్న వంతెనకు అనుబంధంగా నిర్మించే రోడ్డు సర్వే పనులను సోమవారం స్థానిక రైతులు అడ్డుకున్నారు. 150 మీటర్ల వెడల్పుతో కిలోమీటర్పై చిలుకు మేర జరిగే రోడ్డు నిర్మాణం ద్వారా పంట పొలాలు పోయి రైతులు రోడ్డున పడే పరిస్థితి వస్తుందన్నారు. ఈ మేరకు ఆర్డీవో శ్రీనివాస్లో సమావేశమైన రైతులు మార్కెట్ ధర ప్రకారం ఎకరాకి రూ.50 లక్షలు చెల్లించాలని డిమాండ్ చేశారు. రైతుల సమస్యను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి తగిన విధంగా న్యాయం జరిగేలా చూస్తానని ఆర్డీవో హామీ ఇచ్చారు. ఈ సమావేశంలో మాజీ సర్పంచ్ గణేష్ తదితరులు పాల్గొన్నారు.

## లోకేశ్వరాలయంలో

# దీపోత్సవం సందడి



**లోకేశ్వరం, నవంబర్ 3 (ప్రభాత సమాచారం)**
మండల కేంద్రమైన లోకేశ్వరం శివాలయంలో సోమవారం కార్తీక మాసాన్ని పురస్కరించుకొని దీపోత్సవం కార్యక్రమాన్ని భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. భక్తులు ఓంకారం, శివలింగం, స్వస్తిక్, ఆకారాలలో దీపాలను వెలిగించి భక్తిని చాటుకున్నారు.

## దివ్యాంగులకు ట్రైసైకిళ్ల పంపిణీ

**ఆసిఫాబాద్, నవంబర్ 3 (ప్రభాత సమాచారం)**
జిల్లా వికలాంగుల సంక్షేమ శాఖ అధికారి ఆడేపు భాస్కర్ దివ్యాంగుల అభ్యర్థనలకు వెంటనే స్పందించి సానుకూల చర్యలు చేపట్టారు. 90% వైకల్యం ఉన్న షేక్ తాజ్, దెబ్బటి గణేష్ లు ట్రైసైకిల్ కోసం దరఖాస్తు చేసిన వెంటనే అధికారి ఆదేశాల మేరకు ఎఫ్ఆర్ఓ రవి ఇద్దరికీ ట్రైసైకిళ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వికలాంగుల హక్కుల పోరాట సమితి రాష్ట్ర కార్యదర్శి ఇస్లాం బిన్ హసన్ పాల్గొన్నారు.

# మెగాస్టార్‌తో వెంకీ మామ



మెగాస్టార్ చిరంజీవి ప్రధాన పాత్రలో తెరకెక్కుతున్న మనా శంకర వరప్రసాద్ గారు సినిమాలో మరో స్టార్ హీరో వెంకటేష్ దగ్గుబాటి కీలక పాత్రలో కనిపించబోతున్నారని సినిమా వర్గాలు చెబుతున్నాయి. ఈ ఇద్దరు పెద్ద హీరోలు ఒకే తెరపై కనిపించబోతున్నారనే వార్తే అభిమానుల్లో భారీ ఉత్సాహం రేపుతోంది. ఈ చిత్రానికి అనిల్ రావిపూడి దర్శకత్వం వహిస్తున్నారు. ఆయన స్టైల్లో ఉండే కామెడీ, ఫ్యామిలీ, ఎమోషన్స్ కూడిన కథాంశం ఈ సినిమాలో ఉండబోతుందన్న అంచనాలు. ఇందులో వెంకటేష్ గారు ఒక పోలీస్ ఆఫీసర్ పాత్రలో కనిపిస్తారని సమాచారం. అయితే ఇది సాధారణ పాత్ర కాదని వినోదంతో పాటు సినిమాలో కీలక మలుపు తీసుకువచ్చే వ్యక్తిగా ఆయన కనిపించనున్నారు అని తెలుస్తోంది. వెంకటేష్ గారి పాత్రలో కామెడీతో పాటు ఎమోషన్ కూడా ఉండనుందట. ఆయన ఎంట్రీ తర్వాత సినిమా కథ మరింత జోష్ గా మారనుందని ఫిల్మ్ యూనిట్ చెబుతోంది. చిరంజీవి గారు, వెంకటేష్ గారు కలిసి షూట్ చేసిన కొన్ని సన్నివేశాలు ఇప్పటికే పూర్తయ్యాయి. ఈ సన్నివేశాల్లో ఒక పాట కూడా షూట్ చేసారు. ఆ పాట సినిమాకు హైలైట్ కానుంది. మెగాస్టార్ మాస్ అటిట్యూడ్, వెంకటేష్ కూల్ కామెడీ కలిపి ఈ మూవీ ఫుల్ ఎంటర్టైనర్ గా ఉండనుంది. చిత్రీకరణ హైదరాబాద్‌లో ఉన్న భారీ సెట్లో జరుగుతోంది. సినిమా బృందం ఈ ప్రాజెక్ట్‌ను ఎంతో స్పెషల్ గా రూపొందిస్తోంది. అన్ని వయసుల ప్రేక్షకులను ఆకట్టుకునేలా స్క్రిప్ట్‌లో మంచి ఎమోషన్స్, కామెడీ, ఫ్యామిలీ ఎలిమెంట్స్ ఉంటాయని తెలుస్తోంది. సినిమా విడుదలను వచ్చే సంక్రాంతికి ప్లాన్ చేస్తున్నట్లు టాక్ ఉంది. చిరంజీవి, వెంకటేష్ కాంబోలో ఇది ఎంతో ప్రత్యేకమైన సినిమా కానుంది. ఈ ఇద్దరు స్టార్‌ల కామెడీ, అనిల్ రావిపూడి దర్శకత్వం, ఇవన్నీ కలిసి మనా శంకర వర ప్రసాద్ గారు సినిమాను ఒక పెద్ద హిట్ అయ్యేలా కనిపిస్తోంది.



# కియారా చెప్పేసింది కాస్కోండిక

అలనాటి అందాల బాలీవుడ్ తార మీనా కుమారి బయోపిక్ కి రంగం సిద్ధమవుతోన్న సంగతి తెలిసిందే. సిద్దార్ద్ పి. మల్హోత్రా ఈ సినిమా బాధ్యతలు తీసుకున్నారు. ప్రస్తుతం స్టోరీ సహా ప్రీ ప్రొడక్షన్ పనులు వేగంగా జరుగుతున్నాయి. అన్ని పనులు పూర్తి చేసి ఈ ఏడాదిలోనే పట్టాలెక్కించడానికి రెడీ అవుతున్నారు. అయితే మీనా కుమారి పాత్రలో బాలీవుడ్ నుంచి ఏ నటి రంగంలోకి దిగుతుంది? అన్నది ఇంత వరకూ సరైన స్పష్టత లేదు. తొలుత కృతి సనన్ పేరు తెరపైకి వచ్చింది. అటుపై కియారా అద్వాణీ వెలుగులోకి వచ్చింది. కానీ అధికారికంగా ఎలాంటి కన్పర్మేషన్ లేకపోవడంతో నటి ఎవరు? అన్నది క్లారిటీ లేకుండా పోయింది. అటు మేకర్స్ గానీ..ఇటు నటీమణులు గానీ ఎవరూ స్పందించలేదు. తాజాగా ఈ ప్రచారంపై కియారా పూర్తి క్లారిటీ ఇచ్చేసింది. మీనా కుమారి పాత్రలో తానే నటిస్తున్నట్లు అధికారికంగా వెల్లడించింది. `కమల్ ఔర్ మీనా` టైటిల్ తో ఈ సినిమా తెరకెక్కనుంది. ఇందులో మీనా కుమారి భర్త కమల్ పాత్ర ఏ నటుడు పోషిస్తారు? అన్నది ఆసక్తికరం. ఇంత వరకూ ఆ పాత్రకు సంబంధించి ఎంపిక కూడా పూర్తి కాలేదు. కొంత మంది యువ నటుల పేర్లు పరిశీలిస్తున్నారు. ఈ పని మినహా ప్రీ ప్రొడక్షన్ పనులు పూర్తయ్యాయి. అయితే ఈ సినిమా మాత్రం వచ్చే ఏడాది ఆరంభంలోనే ప్రారంభించాలని మేకర్స్ సన్నాహాలు చేస్తున్నారు. ఈ లోగా మిగతా పనులు కూడా పూర్తి చేయనున్నారు. ఒక్కసారి మీనా జీవితంలోకి వెళ్తే... బాలీవుడ్లో ట్రాజెడీ క్వీన్ మీనా కుమారి కి పేరు గాంచారు. వృత్తి, వ్యక్తిగత జీవితం తెరిచిన పుస్తకం లాంటింది. నటిగా ఎన్నో క్లాసిక్ హిట్స్ తో తనకంటూ బాలీవుడ్ చరిత్రలో కొన్ని పేజీలు రాసిపెట్టారు. `సాహిబ్ బివి ఔర్ గులాం`, `దిల్ ఏక్ మందిర్`, `ఫూల్ ఔర్ పత్తర్`, `పకీజా` లాంటి చిత్రాలో అప్పట్లో మీనా కుమారి ఓ సంచలనం. సినిమాలు చేస్తున్నంత కాలం మీనా కుమారి బాలీవుడ్ లో ఓ మెరుపు. అలాగే ఆమె వ్యక్తిగత జీవితం ఎంతో విషాధకరమైంది. ప్రేమ, నిరాశ, మద్యపానం అనే అంశాలు మీనా కుమారి జీవితాన్ని చిన్నాభిన్నం చేసాయి. వృత్తి గత జీవితంలో ఎంత గొప్ప సక్సెస్ సాధించిందో వ్యక్తిగత జీవితంలో అంతకంతకు కోల్పోయింది.



# ప్రభాస్ "ది రాజా సాబ్" విడుదల వాయిదా..?

పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ ప్రస్తుతం బాహుబలి: ది ఎపిక్ తో థియేటర్లలో దుమ్మురేపుతున్నప్పటికీ, ఆయన తదుపరి చిత్రం ది రాజా సాబ్ ఇప్పుడు సోషల్ మీడియాలో పెద్ద చర్చగా మారింది. ఈ సినిమా గురించి తాజాగా వస్తున్న వార్తలు అభిమానులను కొంత ఆందోళనకు గురి చేస్తున్నాయి. ముందుగా ఈ చిత్రం 2026 జనవరి 9న విడుదల కానుందని ప్రకటించారు. కానీ తాజా సమాచారం ప్రకారం, సినిమా విడుదల కొంత వెనక్కి వెళ్లే అవకాశం ఉందని టాక్ వినిపిస్తోంది. కారణం ఇంకా కొన్ని పోస్ట్ ప్రొడక్షన్ పనులు పూర్తి కాలేదట. దీంతో సినిమా యూనిట్ నుండి అధికారిక ప్రకటన కోసం ప్రభాస్ అభిమానులు ఆత్రుతగా ఎదురు చూస్తున్నారు. అభిమానులు సోషల్ మీడియాలో #TheRajaSaabUpdate అనే హ్యాష్‌ట్యాగ్‌తో ట్రెండ్ చేస్తూ, నిర్మాతలు, దర్శకుడు మారుతిని ట్యాగ్ చేస్తున్నారు. "సినిమా వాయిదా నిజమా?" అని ప్రశ్నిస్తున్న ఫ్యాన్స్ సమాధానం కోసం ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. ఇదిలా ఉండగా, ఇటీవల యూరప్‌లో ఒక పాట షూట్ పూర్తయిందని సమాచారం. ఆ సాంగ్ విజువల్స్ అద్భుతంగా వచ్చాయని, సినిమాలో అది హైలైట్‌గా నిలుస్తుందని బృందం చెబుతోంది. ఈ సినిమాలో మాళవిక మోహన్, నిధి అగర్వాల్, రిద్ధి కుమార్ హీరోయిన్లుగా నటిస్తుండగా, సీనియర్ నటుడు సంజయ్ దత్ ఒక కీలక పాత్రలో కనిపించనున్నారు. దర్శకుడు మారుతి ఈ సినిమాను హారర్ కామెడీ టచ్‌తో రూపొందిస్తున్నాడు. ఆయన స్టైల్లో ఉండే కామెడీ, రొమాన్స్, ఫ్యామిలీ ఎమోషన్స్ అన్నీ ఉన్నాయని టీమ్ చెబుతోంది. ది రాజా సాబ్ సినిమాను పీపుల్ మీడియా ఫ్యాక్టరీ భారీ బడ్జెట్‌తో నిర్మిస్తోంది. ఈ సినిమాకు తమన్ సంగీతం అందిస్తున్నారు. ఇప్పటికే విడుదలైన మ్యూజిక్ బిట్స్, ఫస్ట్ లుక్ పోస్టర్ అభిమానుల్లో మంచి హైప్‌ను సృష్టించాయి. సినిమా యూనిట్ ఇంకా అధికారికంగా విడుదల తేదీని మార్చలేదని తెలుస్తోంది. కానీ పోస్ట్ ప్రొడక్షన్ షెడ్యూల్ దృష్ట్యా, సినిమా ఫిబ్రవరి లేదా మార్చి 2026లో రావచ్చని అంచనాలు ఉన్నాయి. మొత్తంగా, ద రాజా సాబ్పై అభిమానుల్లో భారీ ఆసక్తి నెలకొంది. ప్రభాస్ కొత్త లుక్, మారుతి స్టైల్ కామెడీ, తమన్ మ్యూజిక్ ఇవన్నీ కలిసి ఈ సినిమాను మరో భారీ హిట్‌గా నిలబెట్టే అవకాశం ఉంది. అభిమానులు ఇప్పుడు కొత్త రిలీజ్ డేట్ కోసం ఎదురుచూస్తున్నారు.



# బాక్సాఫీస్ గోల్డెన్ లెగ్..



రష్మిక మందన్న.. ప్రస్తుతం ఈమె దూకుడు చూస్తుంటే ఎంతటి వారికైనా ఆశ్చర్యం వేయక మానదు. వరుస పెట్టి సినిమాలు ప్రకటిస్తూ.. ఆ సినిమాల తో వందల కోట్ల క్లబ్లో చేరుతూ సంచలనం సృష్టిస్తోంది. ఇప్పటివరకు ఏ హీరోకి కానీ ఏ హీరోయిన్ కి కానీ సాధ్యం కానీ రికార్డులను క్రియేట్ చేస్తూ అతి చిన్న వయసులోనే "ఇండియన్ బాక్స్ ఆఫీస్ గోల్డెన్ లెగ్" గా పేరు దక్కించుకుంది రష్మిక మందన్న. తన నటనతో కమర్షియల్ సక్సెస్ లు అందుకోవడమే కాకుండా అద్భుతమైన పాత్రల ఎంపికతో తనకంటూ ఒక అభిరుచిని ఏర్పరచుకుంది. ముఖ్యంగా రష్మిక ఏదైనా పాత్ర చేస్తోంది అంటే కచ్చితంగా అది జనాలలోకి వెళ్తుంది అనే నమ్మకం ఆడియన్స్ లో కూడా పెరిగిపోయింది. అలా తనకంటూ ఒక చెరగని ముద్ర వేసుకుంది ఈ ముద్దుగుమ్మ. ఇదిలా ఉండగా.. ఛలో సినిమాతో తెలుగు సినీ ఇండస్ట్రీలోకి అడుగుపెట్టిన ఈమె.. కిరిక్ పార్టీ అనే సినిమాతో తన నటన జీవితాన్ని ఆరంభించింది. ఆ తర్వాత పలు చిత్రాలు చేస్తూ వచ్చిన ఈమెకు సుకుమార్ - అల్లు అర్జున్ కాంబినేషన్లో వచ్చిన పుష్ప సినిమాతో అదృష్టం పట్టుకుంది అని చెప్పాలి. ఆ తర్వాత చేసిన పుష్ప 2, యానిమల్, ఛావా, సికందర్, కుబేర, థామా అంటూ వరుసగా సినిమాలు చేస్తూ ప్రేక్షకులను ఆకట్టుకోవడమే కాకుండా వందల కోట్ల కలెక్షన్స్ వసూలు చేసి రికార్డు సృష్టించింది. మరి ఏ సినిమాకు ఎంత కలెక్షన్స్ వసూలు చేసింది అనే విషయం ఇప్పుడు ఒకసారి చూద్దాం. దేశవ్యాప్తంగా.. పుష్ప సినిమాతో రూ.370 కోట్లు, పుష్ప 2 సినిమాతో రూ.1469.95 కోట్లు రాబట్టి సంచలనం సృష్టించిన రష్మిక.. ఆ తర్వాత వచ్చిన యానిమల్ సినిమాతో రూ. 556 కోట్లు వసూలు చేసి మరో రికార్డును తన ఖాతాలో వేసుకుంది. ఈ ఏడాది మొదట్లో బాలీవుడ్ నటుడు విక్కీ కౌశల్ తో కలిసి ఛావా సినిమా చేసిన రష్మిక.. ఈ సినిమాతో దాదాపు 800 కోట్లకు పైగా వసూలు రాబట్టింది. ఆ తర్వాత సల్మాన్ ఖాన్ సరసన సికందర్ మూవీ చేసింది. అయితే ఈ సినిమా డిజాస్టర్ టాక్ తెచ్చుకున్నప్పటికీ బాక్సాఫీస్ వద్ద సుమారుగా 200 కోట్లకు పైగా కలెక్షన్స్ వసూలు చేసింది.



## రైతులకు లబ్ధి చేకూరేలా
# నిబంధనలకు లోబడి కొనుగోలు జరపాలి

**మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్**






**తాండూర్, నవంబర్ 3 (ప్రభాత సమాచారం)**
రైతు సంక్షేమం కోసం ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి మద్దతు ధర చెల్లించి వరి ధాన్యం, పత్తి కొనుగోలు చేస్తుందని, అధికారులు రైతులకు లబ్ధి చేకూరేలా నిబంధనల ప్రకారం కొనుగోలు ప్రక్రియ నిర్వహించాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. సోమవారం తాండూర్ మండల కేంద్రంలో గల మహేశ్వరి కాటన్స్ జిన్నింగ్ మిల్లులో సిసిఐ ద్వారా పత్తి కొనుగోలు ప్రక్రియను జిల్లా వ్యవసాయ శాఖ అధికారి సురేఖ, జిల్లా మార్కెటింగ్ అధికారి షాహబోద్దీన్, మండల తహసిల్దార్ జ్యోత్స్న లతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో 3 జిన్నింగ్ మిల్లులలో కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందని జరిగిందని తెలిపారు. రైతు సంక్షేమంలో భాగంగా ప్రభుత్వం సి సి ఐ ద్వారా కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి మద్దతు ధర చెల్లించి రైతుల వద్ద నుండి పత్తి కొనుగోలు చేయడం జరుగుతుందని తెలిపారు. 2025-26 సంవత్సరంలో మద్దతు ధర క్రింద సి.సి.ఐ. కు పత్తి విక్రయించేందుకు ప్రభుత్వం ప్రారంభించిన కపాస్ కిసాన్ యాప్ లో రైతులు తమ వివరాలు నమోదు చేసుకుని, పత్తి విక్రయానికి స్లాట్ బుక్ చేసుకునే విధంగా రైతులకు అవగాహన కల్పించాలని తెలిపారు. నిబంధనల ప్రకారం పత్తిలో తేమ శాతం, ఇతర అంశాలను పరిగణలోకి తీసుకుని రైతుల వద్ద నుండి పత్తి కొనుగోలు చేయాలని సూచించారు. ఆధార్ నంబర్ కు అనుసంధానం చేయబడిన బ్యాంకు ఖాతాలో మాత్రమే చెల్లింపులు జరుగుతాయని, ఆధార్ కార్డులో ఫోటో కలిగి ఉన్న రైతు మాత్రమే తక్పట్టిలో ఫోటో దిగవలసి ఉంటుందని తెలిపారు. జిల్లాలో ఇటీవల వర్షాల కారణంగా ఏర్పడిన పరిస్థితులలో పత్తి ఉత్పత్తి తక్కువ అయిందని, సి సి ఐ ద్వారా మద్దతు ధరతో రైతుల వద్ద నుండి తేమ శాతం, ఇతర నిబంధనల ప్రకారం పత్తి కొనుగోలు చేయడం జరుగుతుందని తెలిపారు. క్రాప్ బుకింగ్ లో నమోదు చేసిన రైతుల నుండి కొనుగోలు చేయడం జరుగుతుందని, మండల వ్యవసాయ అధికారి, వ్యవసాయ విస్తరణ అధికారి, జిల్లా వ్యవసాయ అధికారి సమన్వయంతో రైతులకు ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలని తెలిపారు. దళారులు కొనుగోలు చేసిన పత్తిని కొనుగోలు కేంద్రాలలోనికి అనుమతించకూడదని తెలిపారు.



## ఆసుపత్రిలో పూర్తి స్థాయి
# వైద్య సిబ్బందిని నియమించాలి

**లక్షెట్టిపేట, నవంబర్ 3 (ప్రభాత సమాచారం)**
పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో పూర్తి స్థాయిలో వైద్యులను, సిబ్బందిని నియమించాలని అని సోమవారం సిఐటియు జిల్లా కార్యదర్శి దుంపల రంజిత్ కుమార్ ప్రజావాణిలో తాసిల్దార్ దిలీప్ కుమార్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా కార్యదర్శి దుంపల రంజిత్ కుమార్ మాట్లాడుతూ.. లక్షెట్టిపేట, దండేపల్లి, జన్నారం, మూడు మండలాల నుంచి ప్రజలు వైద్యం కోసం నిత్యం వస్తుంటారు కానీ వైద్యులు, సిబ్బంది కొరత ఉండటం ద్వారా ప్రజలకు పూర్తిస్థాయిలో వైద్యం అందించడంలో ఇబ్బందులు కలుగుతున్నాయని ఆరోపించారు. జిల్లా కలెక్టర్, జిల్లా డిఎంహెచ్ఓ, డిసిహెచ్, ఆసుపత్రిలో పూర్తిస్థాయిలో వైద్యులను సిబ్బందిని నియమించి, ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో అడ్లూరి అక్షయ్ కుమార్, సిఐటియు మండల నాయకులు పాల్గొన్నారు.

## ఉపాధి హామీ పనులు కల్పించాలి

**జైనూర్, నవంబర్ 3 (ప్రభాత సమాచారం)**
జన్నారం మండలంలోని అన్ని గ్రామాలలో ఉన్న ప్రతి నిరుపేదకు ఈజీఎస్ పనులలో ఉపాధి కల్పించేలా అధికారులు ప్రణాళికలు రూపొందించాలని సిపిఎం జన్నారం మండల కార్యదర్శి కొండగొర్ల లింగన్న కోరారు. మండలంలోని అన్ని గ్రామాలలో అధికారులు ఉపాధి హామీ గ్రామ సభలను ఏర్పాటు చేస్తున్నారన్నారు. ప్రతి గ్రామంలో ఉన్న కూలీల వివరాలను సేకరించి వారికి జాబ్ కార్డులు ఇచ్చి ఉపాధి కల్పించాలని ఆయన కోరారు.




# గీత కార్మికుల హక్కుల కోసం పోరాటం చేస్తాం

**మోకు దెబ్బ జిల్లా సంఘం అధ్యక్షులు కనకా గౌడ్**



**కుభీర్, నవంబర్ 3 (ప్రభాత సమాచారం)**
గీత కార్మికుల హక్కుల సాధన కోసం ప్రభుత్వంపై పోరాటం చేస్తామని జిల్లా సంఘం అధ్యక్షులు చేపూరి కనుక గౌడ్ పేర్కొన్నారు. నిర్మల్ జిల్లా కుభీర్ మండల కేంద్రంలోని శ్రీ రేణుక ఎల్లమ్మ ఆలయంలో సోమవారం మండలంలోని ఆ యా గ్రామాల గీత కార్మికులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గీత కార్మికులు ఎన్నో సమస్యలతో సతమతమవుతున్నారని, పెన్షన్లు రానివారు ఎందరో అల్లాడిపోతున్నారని పేర్కొన్నారు. చెట్లు గీయనిదే పూట గడవని పరిస్థితిలో ఎందరో గౌండ్లు కాలం వెళ్లదీస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. సమస్యలను సాధించుకునేందుకు గీత కార్మికులు ఐక్యంగా ఉండాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన ఆ సంఘం రాష్ట్ర కోశాధికారి జి. మురళి గౌడ్, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ ముష్కం అశోక్ గౌడ్, జిల్లా అధ్యక్షులు చేపూరి కనకా గౌడ్ లను గౌడ కులస్తులు, గీత కార్మికులు శాలువా, పూలమాలలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల గౌడ కులస్తులు పాల్గొన్నారు.

# ఇద్దరు వ్యక్తులపై న్యూసెన్స్ కేసు నమోదు



**మంచిర్యాల, నవంబర్ 3 (ప్రభాత సమాచారం)**
మద్యం సేవిస్తూ న్యూసెన్స్ చేసిన ఇద్దరు వ్యక్తులపై మంచిర్యాల పోలీస్ స్టేషన్లో కేసు నమోదు చేసినట్లు సోమవారం పట్టణ సీఐ ప్రమోద్ తెలిపారు. పోలీసులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. మంచిర్యాల జిల్లా కేంద్రంలోని రాజీవ్ నగర్ కాలనీలో సంతోష్ కిరాణా షాప్ వద్ద ఆదివారం అర్ధరాత్రి 12 గంటల ప్రాంతంలో చిప్పకుర్తి సతీష్, సబ్బని రాజు, అనే ఇద్దరు వ్యక్తులు మద్యం సేవిస్తున్నారని 100 నెంబర్ కు ఫోన్ వచ్చిందన్నారు. దీంతో అప్రమత్తమైన బ్లూ కోర్టు సిబ్బంది హెడ్ కానిస్టేబుల్ సంజీవ్, రాజు కలిసి కాలనీ కి వెళ్లి మద్యం తాగొద్దని చెప్పడంతో మద్యం మత్తులో ఉన్న వ్యక్తులు అక్కడికి చేరుకున్న కానిస్టేబుల్ లపై దురుసుగా మాట్లాడుతూ.. మద్యం మత్తులో ఉన్న సతీష్, రాజు కలిసి హెడ్ కానిస్టేబుల్ పై దాడికి యత్నించినట్లు తెలిపారు. నిందితులను అదుపులోకి తీసుకొని డ్యూటీ లో ఉన్న పోలీసులపై దాడికి యత్నించిన ఇద్దరిపై కేసు నమోదు చేసినట్లు వివరాలు వెల్లడించారు.

## ఐటిడిఎ ఇంచార్జి పిఓగా యువరాజ్ మర్మట్

**ఉట్నూర్, నవంబర్ 3 (ప్రభాత సమాచారం)**
ఉట్నూర్ ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి ఖుష్బు గుప్తా ఆరు నెలల పాటు ప్రసూతి సెలవులో వెళ్తున్నందున ఆమె స్థానంలో ఉట్నూర్ సబ్ కలెక్టర్ గా ఉన్న యువరాజ్ మర్మట్‌ను ఐటిడిఎ ఇంచార్జి పిఓగా నియమిస్తూ జిల్లా కలెక్టర్ రాజర్షి షా ఉత్తర్వులు జారీ చేశారు.



## బీసీల బిల్లును ఆమోదించాలి

**నిర్మల్, నవంబర్ 3 (ప్రభాత సమాచారం)**
బీసీలకు 42% రిజర్వేషన్ కల్పిస్తూ రాష్ట్ర ప్రభుత్వం తీసుకొచ్చిన బిల్లును కేంద్ర ప్రభుత్వం వెంటనే ఆమోదించాలని కోరుతూ బీసీ నాయకులు సోమవారం నిర్మల్‌లో అధికారులకు వినతిపత్రం అందించారు. బీసీ రిజర్వేషన్ల సాధన సమితి ఆధ్వర్యంలో పట్టణంలో ర్యాలీ నిర్వహించి తహసీల్దార్ కార్యాలయంలో అధికారులకు వినతిపత్రం అందించారు. వారు మాట్లాడుతూ విద్యావంతులు ఉద్యోగస్తులు ప్రజల్లో చైతన్యం నింపే బాధ్యతను భుజాలపై వేసుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో 42 శాతం రిజర్వేషన్ల సాధన సమితి జిల్లా సభ్యులు పాతర్ల హరీష్ ముదిరాజ్, రామగిరి రవీందర్, ప్రభాకర్, న్యాయవాది గంగాధర్ పాల్గొన్నారు.




# రోడ్డు భద్రత నిబంధనలు పాటించాలి

**కాసిపేట, నవంబర్ 3 (ప్రభాత సమాచారం)**
ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రత నిబంధనలు పాటించాలని, రోడ్డు భద్రతపై వాహనదారులు, ప్రజలు, విద్యార్థులు అవగాహన కలిగి ఉండాలని దేవాపూర్ ఎస్సై గంగారాం సూచించారు. సోమవారం మంచిర్యాల జిల్లా కాసిపేట మండలం దేవాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని కొండాపూర్ యాపలో స్థానికులకు రోడ్డు భద్రతపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హెల్మెట్ లేకుండా ప్రయాణించడం, మద్యం సేవించి వాహనాలు నడపడం, సీటు బెల్ట్ ఉపయోగించకపోవడం, సెల్ ఫోన్ వినియోగిస్తూ డ్రైవింగ్ చేయడం, అతి వేగంగా, నిర్లక్ష్యంగా వాహనాలు నడపడం వంటి చర్యలు ప్రమాదాలకు దారితీస్తుందన్నారు. ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రతా నిబంధనలు పాటించాలని సూచించారు. దీంతో పాటు రోడ్డు ప్రమాదాలు, ట్రాఫిక్ నిబంధనలు, ఇన్సూరెన్స్‌పై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది, స్థానికులు పాల్గొన్నారు.



# యువతిని వేధించిన యువకుడు గోదావరిలో దూకి ఆత్మహత్య

**లోకేశ్వరం, నవంబర్ 3 (ప్రభాత సమాచారం)**
ప్రేమ పేరుతో యువతిని వేధించి ఆమె ఆత్మహత్యకు కారణమైన యువకుడు సైతం గోదావరి నదిలో దూకి మృత్యువాతపడ్డాడు. ఈ విషాదకర సంఘటన మండలంలోని వాటోలి గ్రామంలో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. వాటోలి గ్రామానికి చెందిన బండోల్ల నరేష్ (21) అదే గ్రామానికి చెందిన యువతి భూంపల్లి అఖిలను ప్రేమ పేరుతో పలుమార్లు వేధించేవాడు. దీనికి విసిగి పోయిన అఖిల ఆదివారం సాయంత్రం ఆత్మహత్య చేసుకుంది. ఈ ఘటనతో మనస్తాపానికి గురైన నరేష్ కూడా అదే రోజు సాయంత్రం గోదావరి నదిలో దూకి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. సోమవారం ఉదయం స్థానికులు మృతదేహాన్ని గమనించి కుటుంబ సభ్యులకు సమాచారం అందించారు. మృతుని తల్లి బండోల్ల ముత్తవ్వ ఫిర్యాదు మేరకు లోకేశ్వరం





పోలీసులు కేసు నమోదు చేసి, మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఆస్పత్రికి తరలించారు.

**మనస్పర్థలే వారి మరణానికి కారణమా..?**

యువతి క్షణికావేశమే ఇరువురి ప్రాణాలు తీసిందా...? వారి బలవన్మరణానికి కారణాలు ఏమిటి..? కులాలు వేరైనా వారి ఇళ్లలో కూడా వీరి ప్రేమ పట్ల పెద్దగా అభ్యంతరాలు ఏమీ లేనట్టు సమాచారం. గతంలో ఇరువురి ఇంటి పెద్దలు సైతం క్షణికావేశంలో ఆత్మహత్య చేసుకోగా ప్రస్తుతం కుటుంబ పెద్ద పాత్ర పోషిస్తున్న యువతి యువకులు సైతం ఆత్మహత్యకు పాల్పడడంతో వారి కుటుంబాల్లో తీవ్ర విషాదం చోటుచేసుకుంది. బండోల్ల నరేష్ (21) భూంపల్లి, అఖిల (21)లు గత నాలుగు సంవత్సరాలుగా ప్రేమించుకుంటున్నట్లు సమాచారం. కాగా ఈ విషయం వారి కుటుంబ సభ్యులకు తెలిసినా పెద్దగా అభ్యంతరం ఏమీ చెప్పనట్లు తెలిసింది. కానీ వారు ఇరువురి మధ్య మనస్పర్థలు ఎలా వచ్చాయో తెలియదు కానీ ఆదివారం సాయంత్రం అఖిల ఇంట్లో పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకోగా.. విషయం తెలిసిన వెంటనే ఆమెను ప్రేమిస్తున్న యువకుడు నరేష్ గోదావరి నదిలో దూకి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. నరేష్ ద్విచక్ర వాహనాల మరమ్మతుల దుకాణాన్ని నిర్వహిస్తూ కుటుంబాన్ని పోషిస్తున్నాడు. అలాగే యువతి డిగ్రీ చదివి ఇంట్లోనే ఉంటూ తల్లికి సహకరిస్తూ కుటుంబాన్ని పోషిస్తున్నట్లు సమాచారం. ఏది ఏమైనా యువతి క్షణికావేశంతోనే రెండు ప్రాణాలు పోయినట్లు గ్రామంలో ప్రచారం జరుగుతుంది. సోమవారం ఇరువురి అంత్యక్రియలు నిర్వహించారు.



## ప్రజావాణి దరఖాస్తులను త్వరగా పరిష్కరించాలి

ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి ఖుష్బూ గుప్తా

**ఉట్నూర్, నవంబర్ 3 (ప్రభాత సమాచారం)**
ప్రజావాణి కార్యక్రమంలో అందిన దరఖాస్తులపై క్షేత్రస్థాయిలో పరిశీలించి త్వరితగతిన పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని ఉట్నూర్ సమగ్ర గిరిజన అభివృద్ధి సంస్థ ప్రాజెక్టు అధికారి ఖుష్బూ గుప్తా అన్నారు. సోమవారం ఐటిడిఏ ప్రాజెక్ట్ అధికారి కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో వివిధ సమస్యలపై అర్జీదారుల నుండి దరఖాస్తులు స్వీకరించారు. తాండూర్ మండలం పెగడపల్లి గ్రామానికి చెందిన అరికెలా శంకర్ తనకు ట్రాక్టర్ లోన్ మంజూరు కోరుతూ అర్జీ సమర్పించారు.సిరికొండ మండలం రాయిగూడ గ్రామానికి చెందిన అశోక్ తనకు ఏదైనా ఆశ్రమ పాఠశాలలో ఉద్యోగం ఇపించమని కోరుతూ అర్జీ సమర్పించారు. లింగాపూర్ మండలం రాగాపూర్ గ్రామానికి చెందిన టెకం భీము తమ గ్రామానికి సి సి రోడ్డు మంజూరు చేయాలని కోరుతూ అర్జీ సమర్పించారు. వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజలు పింఛన్, ఇందిరమ్మ ఇండ్లు, రైతు భరోసా, స్వయం ఉపాధి పథకాల మంజూరు, వ్యవసాయ, రెవెన్యూ శాఖలకు సంబంధించిన సమస్యలు పరిష్కరించాలని దరఖాస్తులు అందజేశారు. ఈ సందర్భంగా ప్రాజెక్టు అధికారి మాట్లాడుతూ ప్రజావాణిలో అందిన దరఖాస్తులను సంబంధిత శాఖల సమన్వయంతో పరిష్కరించే దిశగా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## యువజన ఉత్సవాల పోటీల నిర్వహణ 6వ తేదీకి మార్పు

**మంచిర్యాల, నవంబర్ 3 (ప్రభాత సమాచారం)**



జాతీయ యువజన ఉత్సవాల సందర్భంగా జిల్లాస్థాయి యువజన ఉత్సవాల పోటీ నిర్వహించు తేదీని 6కు మార్పు చేసినట్లు జిల్లా క్రీడా యువజన సేవల శాఖ అధికారి హనుమంతరావు ఒక ప్రకటనలో తెలిపారు. ఈనెల ఆరవ తేదీన ఉదయం 9 గంటల నుండి జిల్లా కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల మైదానంలో 15 నుండి 29 సంవత్సరాల లోపు అభ్యర్థులకు పోటీలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. జిల్లా స్థాయిలో ప్రథమ స్థానం సాధించిన వారిని రాష్ట్ర స్థాయి యువజనోత్సవాలకు ఎంపిక చేయడం జరుగుతుందని, రాష్ట్ర స్థాయిలో ప్రథమ స్థానం సాధించిన వారు 2026 జనవరి 10వ తేది నుండి 12వ తేదీ వరకు న్యూఢిల్లీలో జరిగే జాతీయస్థాయి యువజన ఉత్సవాలలో పాల్గొంటారని తెలిపారు. జానపద నృత్యం- (గ్రూప్, జానపద పాటలు- (గ్రూప్ విభాగంలో బృంద సభ్యుల సంఖ్య 10కి మించరాదని, నిర్దేశిత గరిష్ట కాలపరిమితి ఉంటుందని, భారత సంప్రదాయానికి అనుగుణంగా ప్రదర్శన ఉండాలని (సినిమా పాటలు అనుమతించబడవు), వాయిద్య పరికరాలు అభ్యర్థులే తెచ్చుకోవాలని, లైవ్ ప్రదర్శన చేసిన వారికి ప్రాధాన్యత ఇవ్వబడుతుందని తెలిపారు. కథా రచన విభాగంలో ఒక్కొక్కరు ఒక రచనను మాత్రమే సమర్పించాలని, వ్యాస రచన 1000 పదాల సమూదాయంతో 60 నిమిషాలలో పూర్తి చేయాలని, ఏ కులాన్నిగాని, ఏ మతాన్ని గాని, జాతిని గాని, వర్గాన్ని గాని కించపరిచే విధంగా ఉండకూడదన్నారు.

## మహిళలు, చిన్నపిల్లల రక్షణకే పోలీస్ శాఖ తొలి ప్రాధాన్యత

కుమ్రంభీం ఆసిఫాబాద్ జిల్లా ఎస్పీ కాంతిలాల్ పాటిల్



**ఆసిఫాబాద్, నవంబర్ 3 (ప్రభాత సమాచారం)**
జిల్లాలోని మహిళలు, యువతులు ఎవరైనా హింసకు గురి అయినట్లయితే నిర్భయంగా పోలీసులను సంప్రదించవచ్చని జిల్లా ఎస్పీ కాంతిలాల్ పాటిల్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. మహిళలు, చిన్నపిల్లల రక్షణ కోసం షీటీం, యాంటీ ఉమెన్ ట్రాఫికింగ్ టీం, భరోసా సెంటర్లు పనిచేస్తున్నాయని తెలిపారు. విద్యార్థినులు, మహిళలు అన్యాయానికి గురైనప్పుడు భయపడొద్దని, ధైర్యం గా ముందుకు వచ్చి ఫిర్యాదు చేస్తే నిందితులపై చర్యలు తీసుకుంటామన్నారు. కళాశాల, పాఠశాలల విద్యార్థులకు ర్యాగింగ్, ఈవ్ టీజింగ్, పోక్సో, షీటీం, యాంటీ ఉమెన్ ట్రాఫికింగ్ పై షీ టీం, భరోసా టీం మరియు సంబంధిత పోలీస్ స్టేషన్ అధికారుల ద్వారా అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలియజేశారు. మహిళలు పనిచేసే ప్రదేశాల్లో ఏదైనా హింసకు గురి అయినట్లయితే షీ టీం ని సంప్రదించాలని తెలియజేశారు. జిల్లా వ్యాప్తంగా అక్టోబర్ నెలలో షీటీం ద్వారా 87 హాట్స్పాట్ ప్రదేశాలను గుర్తించినట్టు, 22 అవేర్నెస్ ప్రోగ్రామ్స్, ద్వారా విద్యార్థిని, విద్యార్థులకు అవగాహన కల్పించామని 16 మందిని రెడ్ హ్యాండెడ్ గా పట్టుకున్నట్లు, 8 పిర్యాదులలో 06 ఎఫ్.ఐ.ఆర్, 2 కౌన్సెలింగ్ పిటిషన్,24 కేసులలో కౌన్సిలింగ్ ఇవ్వడం జరిగిందని తెలియజేశారు. చిన్న పిల్లలు, మహిళల రక్షణ విషయంలో పోలీసు శాఖ పటిష్ఠ చర్యలు చేపడుతుందన్నారు. మహిళలు సామాజిక మాధ్యమాలైన ఫేస్ బుక్, వాట్సాప్, ఇన్స్టాగ్రామ్ వినియోగంలో చాలా జాగ్రత్తగా ఉండాలని, ఫొటోలు, వీడియోలు పోస్టుచేసే సమయంలో వ్యక్తిగత భద్రతకు సంబంధించి అన్ని రకాల భద్రత చర్యలు తీసుకోవాలని సూచించారు. ఎవరైనా మహిళలు ,పిల్లలు హరాస్మెంట్ గురి అయినట్లు గమనిస్తే, పోలీసులను నేరుగా సంప్రదించలేని వారు షీ టీం ని సంప్రదించాలని తెలియజేశారు. జిల్లా వ్యాప్తంగా రెండు షి టీమ్ లు పనిచేస్తున్నాయని, ఆసిఫాబాద్ డివిజన్ షీ టీం నెంబర్ 8712670564, కాగజ్నగర్ డివిజన్ షీ టీం నెంబర్ 8712670565 లేదా డయల్ 100కు సమాచారం అందించాలని, సమాచారం తెలిపిన వారి వివరాలు గోప్యంగా ఉంచడం జరుగుతుందని ఎస్పీ తెలిపారు.



## రహదారి భద్రత మనందరి బాధ్యత

**మంచిర్యాల, నవంబర్ 3 (ప్రభాత సమాచారం)**
రహదారి భద్రత మనందరి బాధ్యత అని, ప్రతి ఒక్కరు రోడ్డు భద్రత నియమాలు పాటించాలని డీసీపీ ఎగ్గిడి భాస్కర్ అన్నారు. సోమవారం హాజీపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని ముల్కల్ల గ్రామంలో పోలీసుల ఆధ్వర్యంలో గ్రామ రహదారి భద్రతా కమిటీని ఏర్పాటు చేసి, రహదారి భద్రతా అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మంచిర్యాల డీసీపీ ఎగ్గిడి భాస్కర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. సదస్సులో పోలీస్ కళా బృందం రోడ్డు భద్రతా నియమాలను పాటలరూపంలో ప్రదర్శించి ప్రజల్లో చైతన్యం నింపారు. ఈ సందర్భంగా డీసీపీ మాట్లాడుతూ ప్రతి ఒక్క రూ రోడ్డు నియమాలు పాటిస్తేనే సురక్షితంగా ఇళ్లకు చేరు కోవచ్చని అన్నారు. హాజీపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో గత మూడు సంవత్సరాల్లో జరిగిన రోడ్డు ప్రమాదాల తీవ్రత, కారణాలను వివరించిన ఆయన, ముల్కల్ల గ్రామ పరిధిలోని జాతీయ రహదారిపై ఈ ఏడాది ఐదుగురు ప్రమాదాల్లో ప్రాణాలు కోల్పోయారని తెలిపారు. మంచిర్యాల నుంచి లక్సెట్టిపేట, గూడెం జం క్షన్ వరకు తరచూగా ప్రమాదాలు జరుగుతున్నాయని పేర్కొ న్నారు. ప్రమాదాలను తగ్గించాలనే ఉద్దేశంతో ప్రత్యేక అవగాహన కార్యక్రమాన్ని చేపట్టినట్లు వివరించారు. ట్రాక్టర్ డ్రైవర్లు మితిమీరిన వేగంతో వాహనాలు నడపడం, రోడ్లపై పశువులను వదిలివేయడం వంటి చ ర్యల వల్ల ప్రమాదాలు జరుగుతున్నాయని హెచ్చరిం చారు. రహదారులపై పశువులను వదిలితే చట్టపరమై న చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు.

## మిగిలిన మద్యం దుకాణాలకు లక్కీడ్రా



**ఆసిఫాబాద్, నవంబర్ 3 (ప్రభాత సమాచారం)**
జిల్లాలో 2025-27కు సంబంధించిన మిగిలిన ఏడు మద్యం దుకాణాలకు సోమవారం జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ భవనంలోని మినీ సమావేశ మందిరంలో లక్కీడ్రా నిర్వహించారు. కలెక్టర్ వెంకటేష్ దోత్రే, జిల్లా ఎక్సైజ్ శాఖ అధికారి జ్యోతికిరణ్తో కలిసి లక్కీడ్రా చేశారు. జిల్లాలో 32 మద్యం దుకాణాలు ఉండగా ఇప్పటికే 25 దుకాణాలకు లక్కీడ్రా నిర్వహించారు. మిగిలిన దుకాణాలను తక్కువ ధరఖాస్తులు రావడంతో తిరిగి దరఖాస్తులు తీసుకున్నారు. గత నెల 26 నుంచి నవంబరు 1 వరకు దరఖాస్తులను స్వీకరించగా మొత్తం 92 దరఖాస్తులు వచ్చాయి. వీటిలో షాపు నంబర్ 9(రెబ్బెన)కు 20 దరఖాస్తులు, షాపు నంబర్ 10(గోలేటి)కి తొమ్మిది దరఖాస్తులు, షాపు నంబర్ 14(కాగజ్నగర్లోని సర్సిల్క్)కు 17, షాపు నంబర్ 22 (రవీంద్రనగర్) 14 దరఖాస్తులు, షాపు నంబర్ 30 (జైనూరు)కు 11, షాపు నంబర్ .31(జైనూరు) 12, షాపు నంబర్ 32(సిర్పూర్-యూ) 9దరఖాస్తులు వచ్చాయి. ఈ దుకాణాలకు దరఖాస్తుదారుల సమక్షంలో లక్కీడ్రా నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ వెంకటేష్ దోత్రే మాట్లాడుతూ మద్యం దుకాణాల కేటాయింపు ప్రక్రియ లక్కీ పద్ధతి పూర్తి పారదర్శకంగా నిర్వహించామని తెలిపారు. జిల్లాలో ఏడు మద్యం దుకాణాలకు నిర్వహించిన లక్కీడ్రాలో దుకాణాలు దక్కించుకొన్న విజేతలుగా నిలిచారు. ఆసిఫాబాద్ డివిజన్ పరిధిలోని షాపు నంబర్ 9కి మహేష్, షాపు నంబర్ 10కి శివమణి, షాపు నంబర్ 30కి శ్రీనాథ్, షాపు నంబర్ .31కి యశ్వంత్రావు, షాపు నంబర్ 32కు ఆత్రం నాగోరావు, కాగజ్నగర్ డివిజన్ పరిధిలోని షాపు నంబర్14కు ఇంద్రనాథ్, షాపు నంబర్ 22కు శ్రీనివాస్గౌడ్ విజేతలుగా నిలిచారు. కాగా 9, 10, 14లకు వరుసగా టోకెన్ నంబర్ 1లో అదృష్టం వరించింది.


## బస్సు దిగుతుండగా ఆభరణాలు చోరీ

**కాగజ్నగర్, నవంబర్ 3 (ప్రభాత సమాచారం)**
కౌటాల మండలం వెల్గి గ్రామానికి చెందిన ఓ మహిళకు బస్సు ప్రయాణంలో చేదు అనుభవం ఎ దురైంది. కౌటాల నుండి కాగజ్ నగర్ చేరుకున్న బస్సు దిగే క్రమంలో గుర్తుతెలియని వ్యక్తులు ఆమె బ్యాగులో ఉన్న బంగారు ఆభరణాలను చోరీ చేశారు. బాధితురాలు పడోరే సులోచన కౌటాల మండలం, లోన్ వెల్గి గ్రామం నుండి కాగజ్ నగర్ చేరుకున్న సులోచన బస్సు దిగుతుండగా, తోపులాట ఆసరాగా తీసుకుని దుండగులు ఆమె బ్యాగులో ఉన్న బంగారు నగలను అపహరిం చారు. బస్సు దిగిన వెంటనే తన బ్యాగును సరి చూసుకున్న సులోచన... అందులో ఉన్న బంగారు ఆభరణాలు కనిపించక పో వడంతో ఒక్కసారిగా షాక్కు గురయ్యారు. విలువైన నగలు పోగొట్టుకోవడంతో ఆమె అక్కడే రోదిస్తూ కుర్చుండిపోయారు. ఆమె రోదన విన్న ప్రయాణికులు, స్థానికులు వచ్చి ఓదార్చారు.

# ఆదిలాబాద్ ఎయిర్ పోర్ట్‌కు గ్రీన్ సిగ్నల్

**ఆదిలాబాద్ ఎయిర్ పోర్ట్‌కు మరో ముందడుగు**
**700 ఎకరాల భూమి సేకరణకు అనుమతి**
**జిల్లా కలెక్టర్‌కు ప్రభుత్వం ఆదేశాలు జారీ**
**ఎట్టకేలకు తీరనున్న జిల్లా వాసుల చిరకాల వాంఛ**

(ప్రభాత సమాచారం, ప్రత్యేక ప్రతినిధి)
ఎప్పుడెప్పుడా అని ఎదురుచూస్తున్న ఆదిలాబాద్ విమానాశ్రయ నిర్మాణానికి అడుగులు పడుతున్నాయి. జిల్లా కేంద్రంలో ఇప్పటికే వాయుసేనకు చెందిన విస్తారమైన స్థలం ఉండటం, దానిని ఎయిర్‌పోర్ట్ నిర్మాణానికి అనుకూలంగా గుర్తించడం స్థానికుల్లో ఆనందం కలిగిస్తోంది. ఎయిర్‌పోర్ట్ అథారిటీ ఆఫ్ ఇండియా (ఏఏఐ) అధికారులు ఇటీవల ఆదిలాబాద్‌లోని వాయుసేన భూమిని పరిశీలించారు. దానిని ఎయిర్‌పోర్ట్ నిర్మాణానికి అనుకూలంగా ఉన్నదిగా నివేదిక సమర్పించారు. ఇదే సమయంలో రాష్ట్ర ప్రభుత్వం కూడా రాష్ట్రవ్యాప్తంగా పలు విమానాశ్రయాల నిర్మాణాన్ని ప్రోత్సహించాలని నిర్ణయించగా, కేంద్ర ప్రభుత్వం సైతం ఆ దిశగా సానుకూలంగా వ్యవహరిస్తోంది.


GOVERNMENT OF TELANGANA
ABSTRACT

Transport, Roads & Buildings Department- Development of Joint user airfield at Adilabad in Adilabad District - Acquisition of land admeasuring an extent of Acres 700 for development of Adilabad Airport - Permission Accorded – Orders - Issued.

TRANSPORT, ROADS AND BUILDINGS (AIRPORTS) DEPARTMENT

G.O.Ms.No. 73 Dated: 03-11-2025
Read the following:

1. From TR&B (R.1) Dept., Lr.No.3101/R.I(2)/2018, Dt:22.05.2018.
2. From AGM (BD),AAI, Lr.No.AAI/BD/Telangana/2021-2/726, Dt:17.06.2021.
3. From the Chairman, AAI, New Delhi, DO No.AAI/ PLG/ 501/Adilabad/530, Dt.12.08.2025.
4. From the Director Aviation, Government of Telangana, Hyderabad, Lr.No. TGSACL/082/8/2025, Dt:02.09.2025.

******

ORDER:

The Government of Telangana has proposed to take up development of (6) Regional Airports in the State. In the reference 1st read above, Airports Authority of India (AAI) was appointed as Consultant to provide Consultancy Services for preparing the Techno Economic Feasibility Reports (TEFRs) for the (6) Airports.

వరంగల్‌తో పాటు ఆదిలాబాద్‌లో కూడా విమానాశ్రయాల నిర్మాణానికి కేంద్ర అనుమతి లభించింది. ఇప్పటికే జిల్లా కేంద్రంలో వాయుసేనకు చెందిన 362 ఎకరాల భూమి అందుబాటులో ఉండగా, తాజాగా మరో 700 ఎకరాలు సేకరించాలని ఏఏఐ ఆదేశాలు జారీ చేసింది. దీని మేరకు రాష్ట్ర రోడ్లు-భవనాల శాఖ ప్రధాన కార్యదర్శి వికాస్ రాజ్ సోమవారం ఆదిలాబాద్ జిల్లా కలెక్టర్‌కు భూసేకరణ చర్యలు ప్రారంభించాలని ఆదేశాలు ఇచ్చారు. రాష్ట్రంలోని వరంగల్, ఆదిలాబాద్‌లలో బ్రౌన్‌ఫీల్డ్ విమానాశ్రయాలను రానున్న రెండేళ్లలో అందుబాటులోకి తీసుకొచ్చేందుకు ఎయిర్‌పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఇండియా కసరత్తు చేస్తున్న విషయం తెలిసిందే. భూసేకరణకు సంబంధించిన అన్ని ప్రక్రియలు పూర్తి కాగానే పనులు ప్రారంభించడానికి ఏఏఐ సిద్ధమవుతోంది. ఇప్పటికే వరంగల్‌లోని మామునూరు విమానాశ్రయ అభివృద్ధికి కావాల్సిన భూసేకరణ పూర్తి కావొచ్చింది. ఇక్కడ అవసరమైన 253 ఎకరాల భూసేకరణకు రూ.205 కోట్లను ఇప్పటికే రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసింది. ఆదిలాబాద్‌లోనూ బ్రౌన్‌ఫీల్డ్ విమానాశ్రయానికి భారత వాయుసేన అంగీకారం తెలుపడంతో ఏఏఐ రాబోయే రెండేళ్లలో ఎయిర్‌పోర్ట్‌ను అభివృద్ధి చేయడానికి సిద్ధమవుతోంది, ఈ రెండు విమానాశ్రయాలను 2027 జూన్ నాటికి అందుబాటులోకి తేవాలని రాష్ట్ర ప్రభుత్వం కేంద్రానికి విజ్ఞప్తి చేసింది. భూసేకరణ బాధ్యతను ఒక ప్రైవేట్ కన్సల్టెన్సీ సంస్థకు అప్పగించారు. ఇప్పటికే ఈ ప్రాజెక్టుకు సంబంధించి డీటైల్డ్ ప్రాజెక్ట్ రిపోర్ట్ సిద్ధమైనట్లు సమాచారం. దీనితో ఆదిలాబాద్ విమానాశ్రయ కల సాకారమయ్యే దిశగా అడుగులు వేస్తున్నట్లు తెలుస్తోంది.



**అడెల్లి పోచమ్మను దర్శించుకున్న**

## మాజీ మంత్రి అల్లోల

సారంగాపూర్, నవంబర్ 3 (ప్రభాత సమాచారం)
తెలంగాణ రాష్ట్రంలోని ప్రసిద్ధిగాంచిన అడెల్లి పోచమ్మ విగ్రహ పున ప్రతిష్టాపన పూజా కార్యక్రమాలు సోమవారం ఘనంగా ప్రారంభమయ్యాయి. మూడు కోట్లతో అడెల్లి ఆల యాన్ని నిర్మించగా కొత్త ఆలయంలో పోచ మ్మ విగ్రహ ప్రతిష్టాపన మహోత్సవం నాలు గు రోజులుగా నిర్వహించనున్నారు. తొలి రోజు విగ్రహ ఉత్సవాల ఊరేగింపు నిర్వహించగా పెద్ద సంఖ్యలో భక్తులు తరలివచ్చి అమ్మవారికి మొక్కులు చెల్లించుకున్నారు. ఆలయంలో పూజా కార్యక్రమాలు నిర్వహించగా మాజీ దేవదాయ శాఖ మంత్రి ఇంద్రకరణ్ రెడ్డి నిర్వాహకులు లక్కిడి జగన్మోహన్ రెడ్డి పూజారి శర్మ, వ్యాపారవేత్త మురళీధర్ రెడ్డి ఆలయ కమిటీ చైర్మన్ పూజా రెడ్డి ఆలయ అధికారులు భూమయ్య పాల్గొన్నారు.

## 'వారిపై చర్యలు తీసుకోండి'



సోన్, నవంబర్ 3 (ప్రభాత సమాచారం)
సోన్ మండలం పాక్ పట్ల గ్రామంలోని దళితుల భూమిని కబ్జా చేసి మట్టి రోడ్డు వేసిన గ్రామ వీడీసీ సభ్యులపైన ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలని ఈరోజు ప్రజావాణిలో జిల్లా అధ్యక్షుడు బత్తుల రంజిత్ ఆధ్వర్యంలో కలెక్టర్‌కు దరఖాస్తు ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా మాట్లాడుతూ దళితులకు అండగా నిలవాల్సిన ఎస్పై వీడీసీ ప్రలోభాలకు లొంగి బాధితుల పైన వారి పక్షాన నిలి చిన అంబేద్కర్ యువజన సంఘం జిల్లా నాయ కులపైన బైండోవర్ కేసులు వేయడం వారిని బెదిరించడం అన్యాయమన్నారు. జిల్లా అధ్యక్షుడు మురళీధర్, జిల్లా ఉపాధ్యక్షులు శ్రీనివాస్, భూమేష్, రవీందర్, భూమేష్, ముత్యం, రాజేశ్వర్ ఉన్నారు.

**పంట మార్పిడిపై**

## రైతులు దృష్టి సారించాలి

**సోయా కొనుగోళ్లను ప్రారంభించిన ఎమ్మెల్యే పాయల్**

ఆదిలాబాద్, నవంబర్ 3 (ప్రభాత సమాచారం)
పంటను అమ్ముకునేందుకు మార్కెట్‌కు వచ్చే రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా కొనుగోళ్లు చేపట్టాలని ఎమ్మెల్యే పాయల్ శంకర్ అధికారులకు సూచించారు. బేల, జైనథ్ మండల కేంద్రాల్లో సోమవారం సోయా కొనుగోలు కేంద్రాలను ఎమ్మెల్యే ప్రారంభించారు. రైతులు పండించిన పంటను పూర్తి స్థాయిలో కొనుగోలు చేసేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే పేర్కొన్నారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ అశోక్ రెడ్డి, పిఏసిఎస్ చైర్మన్ బాలూరి గోవర్ధన్‌రెడ్డి, బీజేపీ నాయకులు పాల్గొన్నారు.



## అడెల్లి పోచమ్మ ఆలయ ధర్మకర్తగా ప్రమాణ స్వీకారం చేసిన నారాయణరెడ్డి

లోకేశ్వరం, నవంబర్ 3 (ప్రభాత సమాచారం)
అడెల్లి పోచమ్మ ఆలయ అభివృద్ధి కోసం తన వంతు కృషి చేస్తానని ఆలయ ధర్మకర్తగా సోమవారం ప్రమాణస్వీకారం చేసిన లోకేశ్వరం మండలంలోని ధర్మోరా గ్రామానికి చెందిన మామిడి నారాయణరెడ్డి అన్నారు. ప్రమాణ స్వీకారం అనంతరం ఆయన నారాయణరావు పటేల్ ను కలిసి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా నారాయణరెడ్డి మాట్లాడుతూ తనపై నమ్మకంతో మాజీ ఎమ్మెల్యే, ముధోల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి నాయకులు నారాయణరావు పటేల్ ఈ అవకాశం కల్పిం చారని ఆయన విశ్వాసంతో తనకు అప్పగించిన బాధ్యతను సమర్థవంతంగా నిర్వహిస్తానని అన్నారు. నాయకులు శంకర్ చంద్ర, భోజరామ్ పటేల్, సాయన్న, పోశెట్టి, మోహన్ పాల్గొన్నారు.





**చేప పిల్లల పంపిణీ కార్యక్రమం**

## పారదర్శకంగా నిర్వహించాలి

**రాష్ట్ర పశుసంవర్ధక శాఖ మంత్రి వాకాటి శ్రీహరి**

ఆసిఫాబాద్, నవంబర్ 3 (ప్రభాత సమాచారం)
రాష్ట్రంలో నీటి వనరులలో మత్స్యకారుల సంక్షేమం కోసం చేప పిల్లలు వది లే కార్యక్రమాన్ని పారదర్శకంగా నిర్వహించాలని రాష్ట్ర పశు సంవర్ధక, మత్స్య, పాడి పరిశ్రమ, క్రీడలు, యువజన శాఖ మంత్రి వాకిటి శ్రీహరి ఆదేశించారు. ఈ సందర్భం గా మంత్రి మాట్లాడుతూ ఈ నెలాఖరు వరకు రాష్ట్రంలోని అన్ని చెరువులు, రిజర్వాయర్‌లలో చేప పిల్లలను వదిలే కార్యక్రమం పూర్తి చేయాలన్నారు. కలెక్టర్ పర్యవేక్షణలో కార్యక్రమం విజయవంతం చేయాలని సూచించారు. జిల్లా మత్స్య శాఖ ఆధ్వర్యంలో రూట్ మ్యాప్ రూపొందించాలని తెలిపారు. జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ భవన సముదా యంలో వీసీ హాల్ నుంచి కలెక్టర్ వెంకటేష్ దోత్రే, జిల్లా మత్స్యశాఖ, పంచాయతీ రాజ్ శాఖ అధికారుల తో కలిసి హా జరయ్యారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో 261 చెరువులు, రిజర్వాయ ర్లు, పెద్ద చెరువులను గుర్తించా మన్నారు. ఈ నెలాఖ రులోగా అన్ని చెరువుల్లో చేప పిల్లలను వదిలే కార్య క్రమం పూర్తి పారదర్శకంగా నిర్వహిస్తామని,30 నుంచి 40 మిల్లీమీటర్ల సైజు గల 66 లక్షల చేప పిల్లలు వదిలే కార్యక్రమం రూపొందించినట్లు తెలిపారు.

**నీటి సంరక్షణపై సమీక్ష...**

జిల్లాలో 2.50 హెక్టార్ల కంటే ఎక్కువ నీరు నిలిచిన ప్రాంతాలను సర్వే చేయాలని కలెక్టర్ వెంకటేష్ దోత్రే అన్నారు. సోమవారం కలెక్టరేట్ భవన సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్ దీపక్ తివారి, ఎం.డేవిడ్, జిల్లా అటవీ అధికారి నీరజ్‌కుమార్, ఆర్డీవో లోకేశ్వర్‌రావులతో కలిసి రెవెన్యూ, నీటి పారుదల, అటవీ, పంచాయతీ రాజ్, వ్యవసాయ శాఖ అధికారులతో సుప్రీం కోర్టు ఆదేశాల ప్రకారం నీటి సంరక్షణపై తీసుకోవాల్సిన చర్యలపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ 2.50 హెక్టార్ల విస్తీర్ణం కంటే ఎక్కువ ఉన్న నీటి వనరులు దాదాపు 150 వరకు ఉన్నాయని వాటిని సర్వే చేసి మ్యాప్‌లు సిద్ధం చేయాలని తెలిపారు. ఈ సమావేశంలో డిప్యూటీ కలెక్టర్ జాస్టిన్ జోల్, జిల్లా పంచాయతీ అధికారి భిక్షపతి తదితరులు పాల్గొన్నారు.

## పట్టణ అభివృద్ధి కోసమే రోడ్డు విస్తరణ



బెల్లంపల్లి, నవంబర్ 3 (ప్రభాత సమాచారం)
బెల్లంపల్లి పట్టణంలో రోజురోజుకు జనాభా పెరగడంతో పాటు వాహనాల రద్దీ విపరీతంగా పెరిగిపోతున్నందున ప్రజల సౌకర్యార్థమే పట్టణంలో రోడ్డు వెడల్పు కార్యక్రమం చేపట్టినట్లు పట్టణ కాం గ్రెస్ అధ్యక్షుడు ముచర్ల మల్లయ్య చెప్పారు. ఎమ్మెల్యే గడ్డం వినోద్ ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు రోడ్డు వెడల్పు పనులు చేపట్టినట్లు తెలిపారు. సోమవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో పదేళ్లపాటు పాలకులు బెల్లంపల్లి అభివృద్ధిని పట్టించుకోలేదని విమర్శించారు. ప్రజల అభివృద్ధిని పట్టించుకోని బీఆర్ఎస్‌ను ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరన్నారు. ఎమ్మెల్యే వినోద్ బెల్లంపల్లి నియోజకవర్గ అభివృద్ధి పాటు పట్టణ అభివృద్ధికి 23 కోట్ల రూపాయల నిధులు తీసుకువచ్చారన్నారు. పట్టణంలో ప్రధాన రహదారి రోడ్డు వెడల్పుకు రూ7కోట్లు వెచ్చిస్తున్నట్లు చెప్పారు. అంతేకాకుండా పట్టణాభివృద్ధికి తాజాగా మరో 18 కోట్ల రూపాయలు ప్రభుత్వం మంజూరు చేసిందన్నారు. ప్రధాన రహదారికి కాల్ టెక్స్ ఫ్లైఓవర్ నుంచి కాంట్రాక్ట్ చౌరస్తా మీదుగా ఆర్టీసీ బస్టాండ్ వరకు మూడు కోట్ల 70 లక్షలతో మెయిన్ రోడ్డుకు ఇరువైపులా కాలువల నిర్మాణం రూ,, 50 లక్షల తో పోచమ్మ చెరువు పార్కు అభివృద్ధి,పట్టణంలో రూ,, 2 కోట్లతో చౌరస్తాల అభివృద్ధి, ఏఎంసీ,మున్సిపల్,గాంధీ చౌరస్తా ల ఆధునీకరణ పనులు చేపట్టనున్నట్లు ఆయన తెలిపారు. మరో 50 లక్షలు కూరగాయల మార్కెట్ వద్ద పార్కింగ్ షెడ్ల ఏర్పాటు కోసం రూ. 50 లక్షలు, గాంధీచౌక్ నుంచి కొత్త బస్టాండ్ వరకు మురికి కాలువల నిర్మాణం మిగతా నిధులతో సిసి రోడ్ల నిర్మాణం చేపడతారన్నారు.

**7 క్వింటాళ్ల కొనుగోలు**

## విధానాన్ని రద్దు చేయాలి

**సీసీఐ మేనేజర్‌కు మాజీ మంత్రి జోగు రామన్న వినతి**

ఆదిలాబాద్, నవంబర్ 3 (ప్రభాత సమాచారం)
ఎకరానికి 7 క్వింటాళ్ల కొనుగోలు అనే కొత్త విధానాన్ని మానుకోవాలని, వాతావరణాన్ని దృష్టిలో ఉంచుకొని తేమ శాతం నిబంధనను తొలగించి పత్తి కొనుగోలు మాజీ మంత్రి, బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు జోగు రామన్న డిమాండ్ చేశారు. జిల్లా రైతాంగం ఎదుర్కొంటున్న సమస్యలపై మాజీ మంత్రి స్పందించి సోమవారం కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండి యా జిల్లా మేనేజర్ పునీత్ రాఠి ని బిఆర్ఎస్ పార్టీ నాయకులతో కలిసి వినతి పత్రాన్ని అందజేశారు. వాతావరణ పరిస్థితుల నేపథ్యంలో జిల్లా రైతాంగం అనేక సమస్యలను ఎదుర్కొంటున్నారని వివరించారు. బేలలో సబ్ మార్కెట్ కొనుగోలు ప్రారంభించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు నారాయణ, యాసం నరసింగ్ రావు, ప్రమోద్ రెడ్డి, లింగ రెడ్డి, సేవ్వా జగదీష్,కుమ్రా రాజు, పరమేశ్వర్, గణేష్ యాదవ్ పాల్గొన్నారు.










- ఆదిలాబాద్ జిల్లాలో జాగృతి జనం బాట
- మార్కెట్ యార్డులో పత్తి రైతులతో మాటా ముచ్చట
- పత్తిరైతుల బాధలు విని చలించిన కవిత
- పెరిగిన తేమ శాతం పత్తిని కొనుగోలు చేయాలని జిల్లా కలెక్టర్‌ను కోరిన కవిత...
- చనక-కోరట బ్యారేజి సందర్శన
- బ్యారేజి సమీపంలో పత్తి చేనులో మహిళలతో కలిసి పత్తి ఏరిన కవిత
- తర్నం బ్రిడ్జి పరిశీలన.. పూర్తి చేయాలని డిమాండ్
- జైనథ్ ఆలయంలో ప్రత్యేక పూజలు
- ఆదిలాబాద్‌లో కుమ్రం భీంకు నివాళులు
- సంప్రదాయ వాయిధ్యాలు, గుస్సాడి నృత్యాలతో కవితకు స్వాగతం పలికిన ఆదివాసులు

# జనం గోస విన్న కవిత









(ప్రభాత సమాచారం ప్రత్యేక ప్రతినిధి)

జాగృతి జనం బాటలో భాగంగా తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు మాజీ పార్లమెంట్ సభ్యురాలు కల్వకుంట్ల కవిత సోమవారం ఆదిలాబాద్ జిల్లాలో విస్తృతంగా పర్యటించారు. జిల్లాకు వచ్చిన కవితకు ఆదివాసులు, మహిళలు అపూర్వ స్వాగతం పలికారు. ఆదిలాబాద్ పట్టణంలో అడుగు పెట్టగానే గోండు వీరుడు కుమ్రం భీం విగ్రహానికి పూల మాలలు వేసి నివాళ్లు అర్పించి తన పర్యటనకు శ్రీకారం చుట్టారు. ఆదిలాబాద్ మార్కెట్ యార్డును సంద ర్శించి పత్తి రైతుల గోసను విన్నారు. మంథా తుఫాన్ కారణంగా వర్షాల కారణంగా పత్తి తడిసి పోయి తేమ శాతం పెరుగడంతో అధికారులు కొనుగోలు చేయడంలేదని రైతులు తమ గోసను మోరపెట్టుకొన్నారు. వర్షాలతో పత్తి పంట తీవ్రంగా దెబ్బతిన్నదని ఇటు మద్దతు ధర కూడా లేక ఇబ్బందులు పడుతున్నామని రైతులు ఆమెకు చెప్పుకొన్నారు. రైతులతో మాట్లాడిన కవిత పత్తి రైతులు గోస పడుతుంటే ఇక్కడ బిజెపి ఎంపీ, ఎమ్మెల్యేలున్న కనీసం కేంద్ర మంత్రుల తో మాట్లాడి రైతులకు మద్దతు ధర కల్పించేలా కృషి చేయడంలో విఫలమయ్యారని విమర్శించారు. పత్తిలో తేమశాతం పేరుతో కొనుగోలు చేయకుండా రైతులను ఇబ్బందులు పెట్టడం సరి కాదన్నారు. 20 శాతం తేమ మించి ఉన్న కొనుగోలు చేసేందుకు సీసీఐ ముందుకు రావాలన్నారు. సీఎం రేవంత్ రెడ్డి జూబ్లీహిల్స్ ఎన్నికలు పక్కనపెట్టి రైతు సమస్యలపై దృష్టి సారించాలన్నారు. అనంతరం జిల్లా కలెక్టర్ రాజర్షి షాతో ఫోన్‌లో మాట్లాడి పత్తిలో తేమ శాతం 20కి మించి ఉన్నా కూడా కొనుగోలు చేసేలా చర్యలు తీసుకోవాలని కోరారు. ఇప్పటికే తుఫాన్ ప్రభావంతో రైతులు తీవ్ర నష్టాల్లో ఉన్నాం న్నారు. అక్కడి నుంచి బయలు దేరిన ఆమె చనాక-కోరట బ్యారేజిని సందర్శించారు. చనాకా కొరటా ప్రాజెక్ట్ 90 శాతం పూర్తైన మిగిలిన 10 శాతం పనులు కూడా కాంగ్రెస్ ప్రభుత్వం చేయదని ఆమె ఆరోపించారు. ఆదిలాబాద్ రైతులకు 50 వేల ఎకరాలకు సాగు నీళ్లు ఇచ్చేందుకు ఈ ప్రాజెక్ట్ కడతామని కాంగ్రెస్, టీడీపీ లు ఈ ప్రాజెక్ట్ పేరు చెప్పి ఓట్లు దండుకున్నాయి. కానీ బీఆర్ఎస్ వచ్చాక చనఖా, కొరాటా ప్రాజెక్ట్ ను 90 శాతం పూర్తి చేసి ప్రాజెక్ట్ ఆపరేషన్స్ కూడా జరుగుతున్నాయన్నారు. కానీ కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక రెండేళ్లలో ఒక్క అడుగు ముందుకు పడలేదన్నారు. ప్రాజెక్ట్‌కు సంబంధించి గతేడాది 72 కోట్లు, ఈ ఏడాది రూ. 179 కోట్లు బడ్జెట్‌లో పెట్టారు. కానీ ఒక్క రూపాయి కూడా రిలీజ్ చేయలేదన్నారు. పత్తి రైతులతో పాటు అసంపూర్తిగా ఉన్న చెనాక-కోర్ట ప్రాజెక్టు పనులపై బీజేపీ ఎమ్మెల్యే ఎందుకు మాట్లాడటం లేదని.. దీన్ని బట్టి చుస్తే ఇక్కడ కాంగ్రెస్, బీజేపీ పార్టీల మధ్య పక్కా మ్యాచ్ ఫిక్సింగ్ ఉందని జాగృతి వ్యవస్థాపక అధ్యక్షురాలు, మాజీ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత ఆరోపించారు. బీఆర్ ఎస్ హయాంలో 90 శాతం పనులు పూర్తయ్యాయని. కేవలం 10 శాతం బడ్జెట్ లో పెట్టిన రూ. 179 కోట్లు ఖర్చు చేస్తే పనులు పూర్తవుతాయని తెలిపారు. తద్వారా రైతులకు 50 వేల ఎకరాలకు నీళ్లందించవచ్చని పేర్కొన్నారు. భోరజ్ మండలంలోని చెనాక-కోర్ట ప్రాజెక్టును సందర్శించారు. నిర్వాసిత రైతులతో మాట్లాడి వారి సమస్యలు తెలుసుకున్నారు. 213 మంది నిర్వాసితులకు పరిహారం అందించాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. బీఆర్ఎస్ చేపట్టిన ప్రాజెక్ట్ అనే కారణంగానే ఈ ప్రభుత్వం పట్టించుకోవడం లేదని మండి పడ్డారు. అప్పటి ప్రభుత్వం హయాంలో రూ. 2వేల కోట్లు ఖర్చు చేసిందని గుర్తు చేశారు. మహారాష్ట్ర వైపు 1500 ఎకరాల భూసేకరణ మిగిలి ఉందని అక్కడ బీజేపీ ప్రభుత్వం ఉండగా..ఇక్కడ ఆ పార్టీకి చెందిన ఎమ్మెల్యే పాయల్ శంకర్ ఉన్నారని అక్కడి ప్రభుత్వాన్ని ఒప్పించి ఎందుకు భూసేకరణ చేయడం లేదని ప్రశ్నించారు. ఇది రాజకీయాలు చేయాల్సిన అంశం కాదని పార్టీలకు అతీతంగా రైతులకు మేలు చేయాల్సిన విషయమని చెప్పారు. ప్రాణహిత-చేవెళ్ల రీ డిజైన్ చేసుకున్నందుకే ఆదిలాబాద్‌కు నీళ్ల కోసం ఈ ప్రాజెక్ట్ డిజైన్ చేశారని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం తుమ్మిడిహేటి ప్రాజెక్టును సైతం రెండేళ్లయిన కట్టడం లేదని మండిపడ్డారు. బ్రిడ్జి పూర్తి అయ్యేవరకు జాగృతి కార్యకర్తలు పోరాటం చేస్తారని హెచ్చరించారు.

















# CHEVELLA BUS ACCIDENT




## కిల్లర్ టిప్పర్ : మృత్యుశాసనం













### మద్దతు ధర కోసం

# నాణ్యమైన పత్తి తీసుకురావాలి

**నిర్మల్ జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్, ఎమ్మెల్యే రామారావు పటేల్ - పత్తి కొనుగోళ్లు ప్రారంభం**





**నిర్మల్, నవంబర్ 3 (ప్రభాత సమాచారం)**
రైతులు నాణ్యమైన పత్తిని మార్కెట్ యార్డులకు తీసుకువచ్చి ప్రభుత్వ మద్దతు ధరను పొందాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ సూచించారు. సోమవారం బైంసా వ్యవసాయ మార్కెట్ యార్డులో పత్తి కొనుగోలు కార్యక్రమాన్ని కలెక్టర్, ముధోల్ ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్, రైతులు, అధికారులు కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, కేంద్ర ప్రభుత్వ ఆధ్వర్యంలోని కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా ద్వారా క్వింటాలుకు రూ.8,110 కనీస మద్దతు ధరను నిర్ణయించినట్లు తెలిపారు. జిల్లాలో పత్తి కొనుగోలు ప్రక్రియ పారదర్శకంగా సాగేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తిచేశామని చెప్పారు. రైతులు 'కపాస్ కిసాన్ యాప్' ద్వారా స్లాట్ బుకింగ్‌లో ఎటువంటి ఇబ్బందులు రాకుండా ప్రత్యేక చర్యలు తీసుకున్నట్లు వివరించారు. మార్కెట్ యార్డుల్లో తాగునీరు, విశ్రాంతి గదులు, తూకం యంత్రాలు, కంట్రోల్ రూమ్ వంటి సదుపాయాలు కల్పించినట్లు తెలిపారు. ఈ సంవత్సరం జిల్లాలో 1,41,455 ఎకరాల్లో పత్తి సాగు, 11,08,646 క్వింటాళ్ల దిగుబడి అంచనా వేశామని కలెక్టర్ పేర్కొన్నారు. రైతులంతా తమ పంటను ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలకు మాత్రమే అమ్మాలని సూచించారు. పంటను బాగా ఆరబెట్టుకొని తెస్తే ప్రభుత్వం నిర్దేశించిన మద్దతు ధర లభిస్తుందని చెప్పారు. తేమశాతం విషయంలో రైతులు ఆందోళన చెందవద్దని, అధికారులు సహకరిస్తారని భరోసా ఇచ్చారు. జిల్లాలో 17 జిన్నింగ్ మిల్స్, 17 కొనుగోలు కేంద్రాలు పనిచేస్తున్నాయని వివరించారు. అనంతరం ముధోల్ ఎమ్మెల్యే మాట్లాడుతూ, వర్షాల కారణంగా పత్తిలో తేమశాతం పెరిగిందని, రైతులు ఆందోళన చెందవద్దని అన్నారు. తేమశాతం విషయంలో అధికారులు సడలింపు ఇవ్వాలని ప్రయత్నిస్తామని హామీ ఇచ్చారు. రైతులు పత్తిని వీలైనంతగా ఆరబెట్టుకొని కొనుగోలు కేంద్రాలకు తీసుకురావాలని సూచించారు. పత్తి రైతులందరికీ మద్దతు ధర లభించేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. అనంతరం మార్కెట్ యార్డులో కలెక్టర్, శాసనసభ్యులు సోయాబీన్ కొనుగోలు కేంద్రాలను కూడా పరిశీలించారు. ప్రతి గింజ సోయా పంటను ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని, రైతులు ఆందోళన చెందవద్దని చెప్పారు. దశలవారీగా టోకెన్లు జారీ చేసి పంటలన్నింటినీ కొనుగోలు చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సబ్ కలెక్టర్ అజ్మీర్ సంకేత్ కుమార్, ఏడి మార్కెటింగ్ గజానన్, జిల్లా వ్యవసాయ అధికారి అంజి ప్రసాద్, మార్కెట్ కమిటీ చైర్మన్ ఆనందరావు పటేల్, వైస్ చైర్మన్ ఫారూక్ అహ్మద్ సిద్ధిఖీ, తహసీల్దార్ ప్రవీణ్, ఎంపీడీవో నీరజ్ కుమార్, మున్సిపల్ కమిషనర్ రాజేష్ కుమార్, అధికారులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.





# సరిహద్దు చెక్ పోస్ట్ వద్ద పటిష్ట గస్తీ నిర్వహించాలి

**నిర్మల్ జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్**



**ముధోల్, నవంబర్ 3 (ప్రభాత సమాచారం)**
తానూరు మండలం బెల్తారోడా అంతర్రాష్ట్ర సరిహద్దు చెక్ పోస్ట్ వద్ద 24 గంటలు పటిష్ట గస్తీ నిర్వహించాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అధికారులను ఆదేశించారు. సోమవారం తానూరు మండలం బెల్తారోడా అంతర్రాష్ట్ర సరిహద్దు చెక్ పోస్ట్ ను జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలో అన్ని పంటల కొనుగోలు ప్రక్రియ ప్రారంభమైనందున పక్క రాష్ట్రం నుంచి పంట అమ్మేందుకు తీసుకువచ్చే అవకాశం ఉన్నందున, నిరంతరం పటిష్ట నిఘా ఉంచాలన్నారు. చెక్ పోస్ట్ గుండా జిల్లాలోకి ప్రవేశించే వాహనాలను క్షుణ్ణంగా తనిఖీ చేయాలని సూచించారు. సీసీ కెమెరాలను ఏర్పాటు చేయాలని పేర్కొన్నారు. వాహనాల వివరాల నమోదుకు సంబంధించి రిజిస్టర్ పరిశీలించారు. తనిఖీ చేసిన వాహనాల వివరాలకు సంబంధించి రిజిస్టర్ నిర్వహించాలని చెప్పారు. ఈ తనిఖీలో బైంసా సబ్ కలెక్టర్ అజ్మీర సంకేత్ కుమార్, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి అంజిప్రసాద్, పౌరసరఫరాల అధికారి రాజేందర్, మేనేజర్ సుధాకర్, తహసిల్దార్ ప్రవీణ్, ఎంపీడీవో నీరజ్ కుమార్, ఇతర అధికారులు, తదితరులు పాల్గొన్నారు.





## బాసర గోదావరికి ఈవో పూజలు

**ముథోల్, నవంబర్ 3 (ప్రభాత సమాచారం)**
కార్తీకమాసం సోమవారాన్ని పురస్కరించుకొని బాసర గోదావరి తల్లికి ప్రత్యేక పూజలు నిర్వహించారు బాసర ఆలయ కార్యనిర్వహణ అధికారిని అంజనాదేవి. సోమ వారం ఘాట్ వద్ద గల సూరేశ్వర ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి గోదావరిలో కార్తీక దీపాలను వది లారు. కార్తీకమాసంలో బాసర గోదావరిని సందర్శించి పునీతులు కావాలని భక్తులను కోరారు. ఈ సందర్భంగా బాసరకు వస్తున్న భక్తులకు ఇబ్బందులు తలెత్తకుండా అన్ని సౌకర్యాలు కలగజేస్తున్నామన్నారు.

## జీవన్ ప్రమాణ్ సర్టిఫికెట్ అందజేయాలి

**మందమర్రి, నవంబర్ 3 (ప్రభాత సమాచారం)**



సీఎంపీఎఫ్ ద్వారా పెన్షన్ పొందు తున్న రిటైర్డ్ సింగరేణి ఉద్యోగులు ప్రతి సంవత్సరం నవంబర్ నెలలో జీవన్ ప్రమాణ్ సర్టిఫికెట్ విధిగా అందజేయాలని ఏరియా పర్సనల్ మేనేజర్ ఎస్ శ్యాం సుందర్ తెలిపారు. సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. సిపిఆర్ఎంఎస్ - ఎన్ఈ మెడికల్ కార్డు(హెల్త్ కార్డు) రెన్యువల్ కోసం సకాలంలో జీవన్ ప్రమాణ్ సర్టిఫికెట్ అందజేయాలన్నారు. లేని యెడల రిటైర్డ్ ఉద్యోగుల పెన్షన్, మెడికల్ కార్డు వ్యాలిడిటి నిలిపివేయడం జరుగుతుందన్నారు. నవంబర్ నెలలో తమకు సంబందించిన జీవన్ ప్రమాణ్ సర్టిఫికేట్‌ను ఆన్‌లైన్‌లో ఆప్‌లోడ్ చేయాల్సి ఉంటుందన్నారు.

## సజావుగా సోయా కొనుగోళ్లు

### కలెక్టర్ అభిలాష అభినవ్

**నిర్మల్, నవంబర్ 3 (ప్రభాత సమాచారం)**
నిర్మల్ జిల్లాలో సోయాబీన్ కొనుగోలు ప్రక్రియ సజావుగా కొనసాగుతోందని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ తెలిపారు. సోమవారం ఆమె మాట్లాడుతూ రైతులకు ఉదయం 6 గంటల టోకెన్లు జారీ చేయడం ప్రారంభమైం దని, అన్ని కొనుగోలు కేంద్రాల్లో ఎటువంటి అంతరాయం లేకుండా కార్యక్రమం కొనసాగుతున్నదని వివరించారు. ప్రస్తుతం జిల్లాలో ఏఎంసీ ముధోల్, బోరేగావ్ (ముధోల్ మండలం), బాసర ఈ మూడు కేంద్రాల ద్వారా ఇప్పటి వరకు 1,400 మందికి పైగా రైతులకు టోకెన్లు జారీ చేసినట్లు తెలిపారు. మార్కెటింగ్, వ్యవసాయ, రెవెన్యూ, పోలీసు శాఖల సమన్వయంతో కొనుగోలు ఏర్పాట్లు సమర్థవంతంగా నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు. రైతులు ఎటువంటి ఇబ్బందులు లేకుండా, క్రమబద్ధంగా టోకెన్లు పొందుతున్నారని కలెక్టర్ తెలిపారు. రైతుల సౌకర్యార్థం, కొనుగోలు కేంద్రాల వద్ద తాగునీరు, నీడ వసతులు, విశ్రాంతి ఏర్పాట్లు కూడా కల్పించామని తెలిపారు. జిల్లా యంత్రాంగం సమన్వయంతో సోయాబీన్ కొనుగోలు నిరంతరంగా కొనసాగుతుందని కలెక్టర్ తెలిపారు.



### బోథ్ నూతన సీఐగా

## గురుస్వామి బాధ్యతల స్వీకరణ

**ఆదిలాబాద్, నవంబర్ 3 (ప్రభాత సమాచారం)**
సోమవారం స్థానిక పోలీసు ముఖ్య కార్యాలయంలో జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్‌ను మర్యాదపూర్వకంగా పూల మొక్క అందజేసి బోథ్ సీఐగా డి గురుస్వామి బాధ్యతలను స్వీకరించారు. ఈ సందర్భంగా ఎస్పీ అఖిల్ మహాజన్ బోథ్ సర్కిల్ పరిధిలో రెండు పోలీస్ స్టేషన్‌లో గంజాయి గుడుంబా లాంటి అసాంఘిక కార్యకలాపాలు పూర్తికా రూపుమాపే దిశగా పోలీసు విధులను నిర్వర్తించాలని, రెండు పోలీస్ స్టేషన్లో పరిధిలో సిబ్బంది పనితీరు, క్రమశిక్షణ, సమయపాలన తప్పనిసరిగా పాటిస్తూ ఉండే విధంగా పర్యవేక్షించాలని సూచించారు. నూతనంగా బోథ్ సర్కిల్ ఇన్స్పెక్టర్‌గా జిల్లాకు రావడం జరిగింది.



## వరి కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి

**సారంగాపూర్, నవంబర్ 3 (ప్రభాత సమాచారం)**
వరి కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని మార్కెట్ కమిటీ చైర్మన్ అబ్దుల్ హాధి అన్నారు. సోమవారం సారంగాపూర్ మండలంలోని మలక్ చించొలి, బిరవెల్లి గ్రామాల్లో డిసిఎంఎస్ ఆద్వర్యంలో ఏర్పాటు చేసిన వరి కొనుగోలు కేంద్రాలను ప్రారంభించి మాట్లాడారు. రైతులు పండించిన వరి ధాన్యాన్ని ప్రభుత్వం ఏర్పాటుచేసిన కొనుగోలు కేంద్రాల్లో విక్రహించి ప్రభుత్వ మద్దతు ధర క్వింటాలుకు రూ.2389/-పొందాలన్నారు. ఈ కార్యక్రంలో మార్కెట్ వైస్ చైర్మన్ శంకర్ రెడ్డి నాయకులు నరేష్, భుమారెడ్డి,రవీందర్ రెడ్డి ,రాజేశ్వర్ ,మురళీ, లక్ష్మన్, సాయన్న, ఇస్మాయిల్, ముత్యం, మల్లయ్య, నిర్వాహకులు సాయి రెడ్డి, రమణయ్య, రైతులు పాల్గొన్నారు.

